

## ప్రతి అర్హుడి ఓటు భద్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి

- గుర్రంతండా గ్రామంలో ఎస్ ఐ ఆర్ పేజ్2 కార్యక్రమంలో భాగంగా ఓటరు జాబితా పరిశీలన

**చివ్వెంల ఆగస్టు 27(ప్రజాజ్యోతి):**

ఎస్ ఐ ఆర్ పేజ్2 కార్యక్రమంలో భాగంగా గుర్రంతండా గ్రామపంచాయతీ గ్రామసభలో బీఎల్ఓలు, కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏలతో కలిసి ఓటరు జాబితాను ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధారావత్ వీరన్న నాయక్ పరిశీలించారు.

వివరాలు 2లో


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్గొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

శుక్రవారం 28 ఆగస్టు 2026 పేజీలు:14




# రక్షా 'బంధం'

- అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక
- నేడు రాఖీపౌర్ణమి ,
- రాఖీ సమయం 5.30 AM నుంచి 1.30PM లోపు కడితే శ్రేష్ఠంకరం



**నిడమనూరు,ఆగష్టు 27(ప్రజాజ్యోతి):**

ఏటా శ్రావణమాసంలో వచ్చేపౌర్ణమి తిథి రోజు రాఖీ జరుపుకుంటారు. శాస్త్రప్రకారం భద్రకాలం ముగిసిన తర్వాత రాఖీ కట్టాలి. ఈ తిథుల విషయంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ రాఖీపండుగ రోజున లక్ష్మీ నారాయణుడిని పూజించి రాఖీ కడితే శుభ ఫలితాలు ఉంటాయని చెబుతున్నారు . అ శ్రావణ పౌర్ణమి రోజు రాఖీ పండుగగా జరుపుకుంటారు.

మిగతా 2 లో

# పోచంపల్లి పోలీస్‌స్టేషన్‌లో

## - అడిషనల్ ఎస్పీ తనిఖీ

- ప్రజలకు సత్వర సేవలందించాలి
- అడిషనల్ ఎస్పీ లక్ష్మీనారాయణ

**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 27 (ప్రజాజ్యోతి):**

యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ ఎస్పీ లక్ష్మీనారాయణ గురువారం పోచంపల్లి పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు. స్టేషన్‌లో సిబ్బంది హాజరు, విధుల నిర్వహణ, స్టేషన్ డైరీ, కేసుల నమోదు, దర్యాప్తు, పెండింగ్ కేసులు, ఫిర్యాదుల వివరాలను పరిశీ లించారు.

మిగతా 2 లో



# ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 27(ప్రజాజ్యోతి):**

ఉద్యోగ,ఉపాధ్యాయ,పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ,ఉపాధ్యాయ,పెన్షనర్ల ఐక్యవేదిక (టి జి ఈ జే ఏ సీ) ఆధ్వర్యంలో ఇచ్చిన దశలవారీ పోరాట కార్యాచరణలో భాగంగా గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో మహా ధర్నా నిర్వహించారు.

మిగతా 2 లో

- సెప్టెంబర్ 10న ఇందిరాపార్క్ వద్ద మహాధర్నాను జయప్రదం చేయాలి



# బియ్యం డబ్బాలో దాచిన బంగారు గొలుసు మాయం

**కొండమల్లేపల్లి, ఆగస్టు 27,(ప్రజాజ్యోతి):**
మండలంలోని పుల్‌సింగ్ తండా గ్రామంలో బంగారు గొలుసు చోరీకి గురైంది. గ్రామానికి చెందిన నేనావత్ రవి (50) వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ప్రస్తుతం ఆయన కొత్త ఇంటి నిర్మాణం చేపడుతుండటంతో, ఇంటి పక్కనే చిన్న రేకుల షెడ్ ఏర్పాటు చేసుకొని అందులో తన వస్తువులను ఉంచుకుంటున్నారు.సుమారు 25 రోజుల క్రితం 17 గ్రాముల బంగారు గొలుసును బియ్యం డబ్బాలో దాచి పెట్టినట్లు రవి తెలిపారు. నిన్న అవసరమై బియ్యం డబ్బాలో వెతకగా గొలుసు కనిపించకపోవడంతో చోరీ జరిగినట్లు గుర్తించారు.ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు పగటిపూట రేకుల షెడ్‌లోకి ప్రవేశించి బంగారు గొలుసును అపహరించి ఉంటారని అనుమానిస్తూ గురువారం కొండమల్లేపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్టు ఎస్సై అజ్మీరా రమేష్ తెలిపారు .

# ప్రతి అర్హుడి ఓటు భద్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా గ్రామపంచాయతీ పరిధిలో మొత్తం ఎన్ని ఓట్లు ఉన్నాయి, వాటిలో ఎన్ని ఓట్లు సక్రమంగా ఉన్నాయి, ఇటీవల ఏమైనా ఓట్లు తొలగించబడ్డాయా, ఇతర పోలింగ్ కేంద్రాలకు ఎన్ని ఓట్లు బదిలీ అయ్యాయి తదితర అంశాలపై బీఎల్‌ఓలు, బీఎల్‌ఏలను అడిగి పూర్తి వివరాలను తెలుసుకున్నారు.ఎస్ ఐ ఆర్ రెండో విడత నిబంధనల ప్రకారం అర్హత కలిగిన ఏ ఒక్క ఓటు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సర్వోత్తమ్ రెడ్డి సూచించారు. ప్రతి ఓటును క్షుణ్ణంగా పరిశీలించి, తప్పులు లేదా అభ్యంతరాలు ఉంటే వాటిని గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కాంగ్రెస్ పార్టీ బీఎల్‌ఏలకు సూచించారు.అర్హులైన ప్రతి పౌరుడి ఓటు హక్కును పరిరక్షించేందుకు బీఎల్‌ఓలు,బీఎల్‌ఏలు బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆయన కోరారు.

# పోచంపల్లి పోలీస్‌స్టేషన్‌లో అడిషనల్ ఎస్పీ తనిఖీ

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఫిర్యాదులను సానుభూతితో స్వీకరించి, చట్టపరంగా పారదర్శకంగా, నిష్పక్ష పాతంగా పరిష్కరించాలని సూచించారు. పెండింగ్ కేసులను త్వరి తగతిన పరిష్కరించాలని, శాంతిభద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు సత్వర పోలీస్ సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు.కార్యక్రమంలో ఏసీపీ చౌటుప్పల్, సీఐ సతీష్‌రెడ్డి, ఎస్‌ఐలు జగన్, లైలా, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# ఉద్యోగ,ఉపాధ్యాయ,పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

మొదటిపేజీ తరువాయి

జిల్లా జేఏసీ బాధ్యులు దున్న శ్యామ్,సెక్రటరీ జనరల్ భూపాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాకు జిల్లావ్యాప్తంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు,పెన్షనర్లు,వివిధ సంఘాల నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.ఉద్యోగ,ఉపాధ్యాయ,పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా నాయకులు డిమాండ్ చేశారు.రాష్ట్ర జేఏసీ అధ్యక్షులు మారం జగదీష్,సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు ఇచ్చిన పిలుపు మేరకు దశలవారీగా ఉద్యమాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు.



### ప్రధాన డిమాండ్లు

- పెండింగ్‌లో ఉన్న పీఆర్సీని వెంటనే అమలు చేయాలి.
- పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను మంజూరు చేయాలి.
- సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని (ఓ పి ఎస్) పునరుద్ధరించాలి.
- పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలి.
- ఉద్యోగులు, పెన్షనర్లకు హెల్త్ కార్డుల సేవలను సక్రమంగా అమలు చేయాలి.
- ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియను చేపట్టాలి.
- పెండింగ్‌లో ఉన్న పదోన్నతులను పూర్తి చేయాలి.
- జీవో నం.25ను సవరించాలి.
- జీవో నం.190ను అమలు చేయాలి.
- వి బి జి ఆర్ ఏ ఎం ఉద్యోగులకు ప్రకటించిన పే స్కేళ్లను అమలు చేయాలి.
- ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల ఇతర సమస్యలను కూడా వెంటనే పరిష్కరించాలి.

రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి జేఏసీ నాయకత్వాన్ని చర్చలకు ఆహ్వానించి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని నాయకులు డిమాండ్ చేశారు.సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 10న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జేఏసీ అడిషనల్ సెక్రటరీ జనరల్ తంగేళ్ల జితేందర్‌రెడ్డి, రాష్ట్ర జేఏసీ నాయకులు రాధాకృష్ణ,కో–చైర్మన్లు ఎన్.సోంబాబు, పి.వీరన్న,షేక్ ఉమర్,నిమ్మల శ్రీనివాస్,సీతారామయ్య,నాగేశ్వరరావు,మన్నెం యాదగిరి,బి.పాండు నాయక్,కోడిరెక్క నాగేందర్,లక్కపాక ప్రవీణ్‌కుమార్,ఎస్.రవికుమార్,నాయిని ఆకాష్‌వర్మ,మడిపడగ సైదులు, డి.బాలు నాయక్, బంధం వెంకటేశ్వర్లు,సుంకరి అనిత,పద్మావతి,వెంకటరమణ,పి.శ్రీనివాస్‌రెడ్డితో పాటు వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.వీబీగ్రామ్ ఉద్యోగుల తరపున రామకృష్ణారెడ్డి,శ్రీరాములు,నాగయ్య,పంచాయతీ కార్యదర్శుల సంఘం నుంచి ఇంద్రబాబు,శ్రీకాంత్‌రెడ్డి,జిల్లా పరిషత్ ఉద్యోగుల సంఘం నుంచి శ్రీధర్‌నాయుడు,ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు అయోధ్య,ఇరిగేషన్ ఉద్యోగుల సంఘం నాయకులు భూపతి వెంకటయ్య,రాష్ట్ర నాయకులు డాక్టర్ బట్టు గోపి,రేపక లింగన్న,పబ్బతి వెంకటేశ్వర్లు,మర్యాద సైదులు తదితరులు పాల్గొన్నారు.

# రక్షా 'బంధం'

మొదటిపేజీ తరువాయి

అయితే.. ఈసారి ఆస్ట్రాలజీ ప్రకారం కొన్ని దశాబ్దాల తర్వాత ఈఏడాది రాఖీ పండుగ 2026 రోజున అరుదైన మహా సంయోగం ఏర్పడబోతుందట. శ్రీకృష్ణుడికి ద్రౌపది, ఇంద్రుడికి శచీదేవి రక్ష కట్టిన ఘట్టాలను ఆయన గుర్తుచేశారు. ఈ ఏడాది ఆగస్టు 27న పౌర్ణమి ప్రారంభమైనా, సూర్యోదయ తిథి ప్రమాణంగా ఆగస్టు 28 శుక్రవారమే రాఖీ జరుపుకోవాలని సూచించారు. రోజులో ఎప్పుడైనా కట్టవచ్చున్నారు. కానీ 5.30గావీ నుంచి 1.30గావీలోపు సోదరు లకు రాఖీ కట్టకూడదని పండితులు చెబుతున్నారు. కాబట్టి రాఖీ పండుగను ఆగస్టు 28న తేదీన నిర్వహించుకుంటారు. ఇక ఆగస్టు 28 రాఖీ పండుగ రోజున సౌభాగ్య యోగం కూడా ఏర్పడనుంది.

### -అన్నయ్య సన్నిధి అదే నాకు పెన్నిది..

'అన్నయ్యసన్నిధి అదే నాకు పెన్నిది.. కనిపించే దైవమే ఆ కనులలో సన్నిధి' అని ఓ చెల్లి తన సోదరుడి గురించి పాట పాడడంలో ఎంతో అర్థం ఉంది. తనను ప్రాణం కంటే మిన్నగా ప్రేమించే అన్నయ్యలంటే ప్రతీ చెల్లికి అభిమానమే. సోదరీసోదరుల ఆత్మీయతకు అద్దం పట్టేదే రక్షా బంధనం'. ఇంటి ఆడపడుచు మహాలక్ష్మి స్వరూపంగా, పరాశక్తికి ప్రతీకగా భావించే సంస్కృతి మనది. కష్టసుఖాల్లో మేము మీకు అండగా ఉన్నామన్న భరోసాను సోదరులు అక్కా చెల్లెళ్లకు కల్పించడమే రాఖీ బంధం. అన్నాచెల్లెళ్ల ఆత్మీయ చిహ్నానికి, వారి మధ్య అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమిని నేడు ఉమ్మడి జిల్లాలో ఘనంగా జరుపుకోనున్నారు. ఆక్కాచెల్లెళ్లు సోదరులకు రాఖీలు కట్టి మిఠాయి తినిపిస్తారు. తర్వాత వారు కానుకలు ఇస్తారు. ఇది వారి ప్రేమ, అనురాగానికి వారధిగా నిలుస్తుంది. సుదూర ప్రాంతాల్లో ఉన్న వారు ఆత్మీయులకు పోస్టు ద్వారా లేదా ఇతర మార్గాల ద్వారా రాఖీలను పంపారు. భారతీయ ధర్మశాస్త్రాల్లో తెలిపిన రక్షాబంధన్ రోజున సోదరు నికి తిలకధారణ గావించి అక్షింతలతో ఆశీర్వదించి రక్షణ కవచాన్ని కడుతుంది. ఇది దేవతారక్షగా కాపాడుతుందని వారి నమ్మకం.

### -దేవతల కాలం నుంచి..

శ్రీరామునికి కౌసల్య రాఖీ కట్టిందని, రాక్షసుడు విష్ణు భక్తుడైన బలికి మహాలక్ష్మి రాఖీ కట్టి మృత్యువు నుంచి కాపాడిం దాని, శకుంతల తన గారాల కొడుకు భరతునికి శత్రుభయం లేకుండా తాయిత్తు కట్టిందని కథలు ఉన్నాయి. దేవేంద్రుడు సకల రాక్షసుల మధ్య 12 ఏళ్లు మహాయుద్ధం జరిగింది. ఈ సందర్భంలో రాక్షస రాజు ముల్లోకాలను జయించాడు. పరిస్థితిని గుర్తించిన బృహస్పతి ఇంద్రునికి విజయం కల గాలని ఇంద్రాణితో రక్ష కట్టించాడు. ఇది శ్రావణపౌ ర్ణమి రోజు వేద పండితుల మంత్రోచ్చారణలో జరిగిందని పురాణాలు చెబుతున్నాయి.

### -రాజుల కాలం నుంచి..

రాజుల కాలం నుంచి రక్షాబంధం గురించి అనేక కథలు ప్రచారంలో ఉన్నాయి. అలెగ్జాండర్ ప్రేయసి రుక్సానా పురుషోత్తమునికి రక్షా సూత్రం కట్టినం దుకే అతన్ని విడిచిపెట్టాడు. హుమాయూన్ చక్రవ ర్తి రాణి కర్ణావతి రాఖీ పంపించి అతడి రక్షా పాం దింది. ఛత్రపతి శివాజీ భవానిదేవి ప్రసాదించిన ఖడ్గాన్ని పొంది వేద ధర్మరక్షణలకు ప్రతిన చేస్తూ రక్షా ధరించారనే కథలు ప్రచారంలో ఉన్నాయి. శ్రావణపౌర్ణమిన రాఖీ కట్టడం వల్ల తల్లీబిడ్డకు, భార్య భర్తలకు తొలి దశ ఏర్పడింది. మలిదశలో సోదరీ సోదరునికి రక్షా కట్టడం జరిగింది. ఈ కాలంలో ప్రతీ మహిళా తనకు పరిచయం ఉన్న పురుషునికి సోదరభావంతో రాఖీ కట్టడం, రాఖీ పంపడం, రాఖీని అందుకున్న పురుషుడు ఆమెను సోదరిగా బహుమతులివ్వడం ఆనవాయితీగా వస్తోంది.

### -ఎక్కడున్నా తమ్మునికి రాఖీ కట్టుడే-అనుషా రెడ్డి

తమ్ముడు హైదరాబాద్ లో ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నాడు.చిన్ననాటి నుంచి తమ్ముడు సంతోష్ కు రాఖీ కడుతున్నాను.చదువు పూర్తయి,ఉద్యోగంలో చేరినా పండుగకు ఇంటికి వచ్చి, తమ్మునికి రాఖీ కడుతుంటాను. సెలవులు రావడంతో రెండు రోజులు ముందుగానే స్వగ్రామానికి వెళ్లి రాఖీ కడతాను.

### -అన్నయ్య అంటే చాలా ఇష్టం-ఉమ్మడి గీతారెడ్డి

మాఅన్నయ్యలు అంటే చాలా ఇష్టం. ప్రస్తుతం ఇద్దరు అన్నయ్యలు చదువుకుంటున్నారు .ఓ చోట,నేను ఇంటికి నేను హైదరాబాద్ లో ఎల్ కేజీ గా విద్యను అభ్యసిస్తున్నాను. నేను అన్నయ్యల కోసం స్వగ్రామానికి వెళ్లి పండుగ రోజున అన్నయ్యలకు రాఖీ కడుతాను.

# గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

## - పల్లెల్లో మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

## - గుర్రం తండలో రూ.72 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**చివ్వెంల ఆగస్టు 27 (ప్రజాజ్యోతి):** గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు.పల్లెల్లో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించి,గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.చివ్వెంల మండలం గుర్రం తండలో శుక్రవారం చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు సర్వోత్తమ్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దారావత్ వీరన్న నాయక్,సర్పంచ్ ధరావత్ వినోద్ నాయక్తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా రూ.20 లక్షల వ్యయంతో గ్రామపంచాయతీ భవనం,రూ.12 లక్షలతో అంగన్వాడీ కేంద్ర భవనం,రూ.30 లక్షలతో ఫుడ్ స్టోరేజ్ భవనం,రూ.10 లక్షలతో సంఘ భవనం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మొత్తం రూ.72 లక్షల విలువైన అభివృద్ధి పనులు గుర్రం తండలో చేపడుతున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ, దివంగత నాయకులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆశయాలు, అభివృద్ధిసంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లేందుకు తాను ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చానని అన్నారు.స్వర్గీయ ఇందిరాగాంధీ నుంచి దామోదర్ రెడ్డి వరకు కాంగ్రెస్ పార్టీ గిరిజనులు,లంబాడీల అభివృద్ధికి ఎనలేని కృషి చేసిందని పేర్కొన్నారు.గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తండాలు ఆశించిన స్థాయిలో అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో సూర్యాపేట నియోజకవర్గంలోని ప్రతి తండాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.గత పాలకులు డబుల్ బెడ్రూమ్ ఇళ్ల పేరుతో ప్రజలకు హామీలు ఇచ్చినా, పేదలకు ఆశించిన స్థాయిలో ఇళ్లు అందలేదని అన్నారు. దివంగత నాయకులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి సహకారంతో తొలి విడతలో నియోజకవర్గానికి 3,500 ఇళ్లు మంజూరు చేయించామని, ప్రస్తుతం అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు అందించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం.కాంగ్రెస్ పార్టీ బడుగు,బలహీన వర్గాల పార్టీ గుర్రం తండ అంటేనే కాంగ్రెస్.కాంగ్రెస్ అంటేనే గుర్రం తండ" అని సర్వోత్తమ్ రెడ్డి అన్నారు.గ్రామపంచాయతీ భవనాలు కేవలం పరిపాలనా కేంద్రాలుగా కాకుండా గ్రామీణ ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత సులభంగా అందించే కేంద్రాలుగా ఉండాలని ఆయన అన్నారు.గ్రామాల్లో రహదారులు,డ్రైనేజీ, తాగునీరు,విద్యుత్,పారిశుద్ధ్యం తదితర మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల సంక్షేమం,అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని, ప్రజల అవసరాలను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు.గ్రామం అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, పల్లెల్లో ప్రతి కుటుంబానికి మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు.గుర్రం తండలో చేపడుతున్న గ్రామపంచాయతీ భవనం,అంగన్వాడీ కేంద్రం,ఫుడ్ స్టోరేజ్ భవనం,సంఘ భవనం నిర్మాణాలు పూర్తయితే ప్రజలకు పరిపాలనా సేవలు మరింత చేరువ అవుతాయని, గ్రామ అభివృద్ధికి ఇవి కీలక ముందడుగులుగా నిలుస్తాయని సర్వోత్తమ్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





# శ్యామ్ సుందర్ జన్మదినంన అన్నదానం



**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 27 (ప్రజాజ్యోతి):** బీజేపీ యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ అధ్యక్షుడు పి.వి శ్యామ్ సుందర్ జన్మదినం సందర్భంగా భూదాన్ పోచంపల్లి బిజెపి నాయకులు అబ్దుల్లాపూర్మెట్లోని ఆలేటి ఆశ్రమంలో మానసిక రోగులు, వికలాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమ పెద్దలు ప్రత్యేక పూజలు నిర్వహించి శ్యామ్ సుందర్కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.సేవా కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని ఆశ్రమ నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చింతల రామకృష్ణ, కేసారం కృష్ణారెడ్డి, మేకల చొక్కారెడ్డి, పల్లెక్కడి బస్వయ్య, సీత లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార

**దేవరకొండ, ఆగస్టు 27,(ప్రజా జ్యోతి) :**

బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కదారి అంజయ్య యాదవ్ కుమారుడు సాయిరామ్ యాదవ్ మౌనికల వివాహ వేడుక హైదరాబాద్‌లోని శ్రీ మంత్ర కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. ఈ శుభకార్యానికి దేవరకొండ మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి రమావత్ రవీంద్ర కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కళ్యాణ వేదికపై నూతన వధూవరులను రమావత్ రవీంద్ర కుమార్ దుశ్శాలువాతో సత్కరించి, పూలమాలలు వేసి ఆశీర్వదించారు. కొత్త దంపతులు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో కలకాలం వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం కదారి అంజయ్య యాదవ్ కుటుంబ సభ్యులకు వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వివాహ మహోత్సవంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, తోటకూరి పరమేష్, సర్పంచులు రైనబోయిన శ్రీను, కావటి వెంకటేష్, పంది హరికృష్ణ, షేక్ ఇస్మాయిల్, శ్రీమర్ల శ్రీనులతో పాటు పలువురు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని వధూవరులను దీవించారు.



# ఆర్డిఓ ని కలిసిన బి ఎన్ తిమ్మాపురం సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి

**భువనగిరి రూరల్ ఆగస్ట్ 27 (ప్రజాజ్యోతి)**

బి ఎన్ తిమ్మాపురం సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి మండలం బిఎన్ తిమ్మాపూర్ గ్రామస్తులు ఆర్డీవో ని కలిసి ఇటీవలే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశంతో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో ప్రభుత్వం విడుదల చేసిన ఆర్ అండ్ ఆర్ నిధులు త్వరగా నిర్వాసి తుల ఖాతాలో జమ చేయాలని పలు సమస్యలపై కి వినతి పత్రాన్ని అందజే యడం జరిగింది మా గ్రామంలో ఉన్న నిర్వాసి తులందరూ,అన్ని రకాలుగా పూర్తిగా నష్టపోతున్నందున గ్రామంలోని 114 సర్వేలో సమస్యాత్మకంగా ఉన్న ఇండ్లు మరియు ఓపెన్ ప్లాట్లు అన్నింటికీ,నష్టపరిహారం చెల్లించాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీవో స్పందిస్తూ కలెక్టర్ తో చర్చించి ముందు గ్రామంలో ఉన్న అన్ని ఇండ్ల నష్ట పరిహారాలను త్వరలో అందజేస్తామని హామీ ఇచ్చారని సర్పంచ్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సింగిల్ విండో డైరెక్టర్ వార్డు సభ్యులు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు మాజీ వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.




# గుడిపల్లిలో వనమహోత్సవం మొక్కలు నాటిన సర్పంచ్ కున్‌రెడ్డి రాజశేఖర్ రెడ్డి

**దేవరకొండ, గుడి పల్లి,ఆగస్టు 27, (ప్రజా జ్యోతి) :**





గుడిపల్లి మండల కేంద్రంలో వనమహోత్సవం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కున్‌రెడ్డి రాజశేఖర్ రెడ్డి స్వయంగా మొక్క నాటి ఈ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పిలుపునిచ్చారు. మారుతున్న వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో కాలుష్యాన్ని కట్టడి చేస్తూ మన గ్రామాన్ని హరితమయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు మొక్కలు నాటి భవిష్యత్తును కాపాడుదాం అనే నినాదంతో ప్రభుత్వం పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోందని సర్పంచ్ తెలిపారు. ప్రజల సహకారంతో గ్రామంలో పచ్చదనం పెంపొందించడంతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడం కోసం అటవీశాఖ, గ్రామ పంచాయతీ సిబ్బందితో పాటు గుడిపల్లి ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ అరవపల్లి శ్రీనయ్య, వార్డు సభ్యులు, ఫీల్డ్ అసిస్టెంట్ భూతం అనిత, వి.బి.జి రాంజీ, ఉపాధి హామీ కూలీలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలు నాటారు.

# ముత్యాలమ్మ బోనాల పండుగలో దైద రవీందర్

**నకిరేకల్: ఆగస్టు 27 ప్రజా జ్యోతి**

నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలోని ఎస్సీ కాలనీలో శ్రీ ముత్యాలమ్మ బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పన్నాల రాఘవరెడ్డి, నకిరేకల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లింగాల వెంకన్న, నాయకులు వంటెపాక అంబేద్కర్, ఏర్పుల తాజేశ్వర్, వంటెపాక రాములు, తిరుమలేశ్, వంటెపాక నక్షత్, చెనగోని రాజశేఖర్‌తో పాటు యూత్ కాంగ్రెస్ నాయకులు, కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సిద్దార్థ్ యాదవ్‌వైష్ణవి వివాహ వేడుకకు హాజరైన నలగాటి ప్రసన్న రాజ్

**నల్గొండ: ఆగస్టు 27 ప్రజా జ్యోతి**

నల్గొండ పట్టణంలోని చిన వెంకట్ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నకిరేకల్ పట్టణానికి చెందిన రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి కొమ్ము కోటేష్ యాదవ్ కుమారుడు సిద్దార్థ్ యాదవ్, వైష్ణవిల వివాహ మహోత్సవానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నలగాటి ప్రసన్న రాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు యాతాకుల సోమయ్య, వంటెపాక సుందర్, చెరుకు వెంకటాద్రి, చెవుగోని శంకర్, యాతాకుల కిరణ్, చింతమళ్ల శ్రీను, కందాల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ముందస్తు రాఖీ పండుగ సంబరాలు



**నాంపల్లి, ఆగస్టు, 27(ప్రజాజ్యోతి):**

మండలంలోని దామెర ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయులు సామాజిక కార్యకర్త గురిజ మహేష్ ఆధ్వర్యంలో విద్యార్థులలో సోదర భావం పెంపొందించడానికి ముందస్తు రాఖీ పండుగ సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సోదర సోదరీమణ భావనతో, రక్షా బంధన్ ప్రతీకగా రాఖీలు కట్టుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులందరూ సోదర భావంతో కలిసిమెలిసి, ఒకరికొకరు రక్షగా ఉండాలని సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందా రాజశేఖరం, ఉపాధ్యాయులు యాదయ్య, వెంకటరమణ, హిమామ్,మహేష్, శ్రవణ్,శిరీష, రవి, సాజిదా బేగం, సౌజన్య, శివరాణి , విద్యార్థులు పాల్గొన్నారు.

# 18 ఏండ్లు నిండిన వారు అవకాశం సద్వినియోగం చేసుకోవాలి

## - తహశీల్దార్ జంగాల కృష్ణయ్య

- మండలంలో 'సర్' ప్రక్రియ పై గ్రామసభలు
- పేరు, చిరునామా పరిశీలించే అవకాశం
- నోటీసులు, చర్యలపై ప్రజలకు అవగాహన

కొత్త ఓటు నమోదుకు అవకాశం...





**నిడమనూరు, ఆగస్టు27(ప్రజాజ్యోతి):** 18 ఏండ్లు నిండిన యువతీ యువకులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ జంగాల కృష్ణయ్య అన్నారు. ఎస్ఐఆర్-2026 ప్రక్రియలో భాగంగా తెలంగాణ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సభలు నిర్వహణలో భాగంగా గురువారం నిడమనూరు మండలంలో గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించినట్లు తహశీల్దార్ జంగాల కృష్ణయ్య తెలిపారు. ఈసందర్భంగా నిడమనూరు గ్రామ సభల్లో తహశీల్దార్ జంగాల కృష్ణయ్య మాట్లాడుతూ డ్రాఫ్ట్ ఓటర్ జాబితాను ప్రజల సమక్షంలో చదివి వినిపించడంతో పాటు ఓటర్లు తమ పేరు, చిరునామా, ఇతర వివరాలను పరిశీలించుకునే అవకాశం కల్పించనున్నారు. జాబితాలో ఏమైనా తప్పులు లేదా అభ్యంతరాలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకు రావాలని అధికారులు సూచించారు. 2026 అక్టోబర్ 1 నాటికి 18 ఏండ్లు నిండిన యువతీ యువకులు ఓటరుగా నమోదు చేసుకునేందుకు ఫారం -6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని అధికారులు ఈ గ్రామ సభల్లో సూచించనున్నారు. ఓటరు వివరాల్లో చిరునామా మార్పు, ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి మారడం, ఇతర సవరణలు అవసరమైతే ఫారం-8 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఓటరు జాబితాలో పేరు తొలగింపు లేదా ఇతర అభ్యంతరాలు ఉన్న వారు ఫారం-7 ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని వెల్లడించారు. అవసరమైన పత్రాలు, ధ్రువీకరణ వివరాలు, నోటీసులకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపైనా గ్రామ సభల్లో ప్రజలకు అవగాహన కల్పించనున్నట్టు తెలిపారు. ప్రతి ఓటరు గ్రామ సభకు హాజరై డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో తన వివరాలను తప్పనిసరిగా పరిశీలించుకోవాలని, భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవస రమైన సవరణలు, అభ్యంతరాలను నిర్ణీత ఫారాల ద్వారా సమర్పించాలని ఆఫీసర్లు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, అధికారులు ఎన్నికల ఇంచార్జ్ డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్ ,ఎంఆర్ ఐలు సైదులు , ఎన్ఆర్ఐ ఆఫీజ్, సూపర్ వైజర్ లు బి ఆంజనేయులు,జే ఈశ్వర్,బి. సైదులు , మోహన్ కృష్ణ,బిఎల్వో లు బారెడ్డి అనుషా రెడ్డి , లింగం,ఝాన్సీ,బిఎల్వోలు ,ఓటర్లు,తదితరులు ,పాల్గొన్నారు.

# ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి: దైద రవీందర్

**నకిరేకల్: ఆగస్టు 27 ప్రజా జ్యోతి**

నకిరేకల్ నియోజకవర్గం పరిధిలోని 225వ బూత్ లెవెల్ వార్డు సభలో కాంగ్రెస్ నాయకుడు దైద రవీందర్ పాల్గొని ఓటర్ లిస్ట్ డ్రాఫ్ట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితాలోని వివరాలను పరిశీలించి, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాధాన్యతపై కార్యకర్తలకు అవగాహన కల్పించారు. దైద రవీందర్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ ప్రసాదించిన అత్యంత శక్తివంతమైన ఆయుధం ఓటు హక్కు అని అన్నారు. "ఒక మనిషిఒక ఓటుఒకే విలువ" అనే స్ఫూర్తితో ప్రతి ఒక్కరికీ సమాన ఓటు హక్కు కల్పించారని తెలిపారు. ప్రజలు తమ ఓటు విలువను తెలుసుకుని, ఆ ఓటుతో తమ భవిష్యత్తును నిర్ణయించుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఓటర్ జాబితాలో తమ పేరు, వివరాలను పరిశీలించుకోవాలని, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు బూత్ స్థాయి నుంచే చురుకుగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాజ్యాంగ విలువలను కాపాడుతూ ప్రజల అభివృద్ధికి కృషి చేసే నాయకులను ఎన్నుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు బి ఎల్ ఓ వంటెపాక నాగరాజు, పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న, వంటెపాక అంబేద్కర్, ఏర్పుల తాజేశ్వర్, డి. పరమేశం, వంటెపాక రాములు, గింజల లక్ష్మితో పాటు వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# న్యూ కిడ్స్ పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలు

**హాలియా,ఆగస్టు27(ప్రజా జ్యోతి)**

హాలియాలోని న్యూకిడ్స్ పాఠశాలలో గురువారం ఆర్ఎస్ఎస్,ఏబీవీపీ ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల విద్యార్థినులు విద్యార్థులకు రాఖీలు కట్టి తమ సోదరభావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం మనాది శ్రీలత రవీందర్ మాట్లాడుతూ.. రక్షాబంధన్ అన్నాచెల్లెళ్ల పవిత్ర అనుబంధానికి ప్రతీక అని తెలిపారు. శ్రీకృష్ణుడి వేలికి గాయమైనప్పుడు ద్రౌపది తన చీర కొంగును కట్టి ఆత్మీయతను చాటుకుందని,దానికి ప్రతికగా కృష్ణుడు ఆమెకు రక్షణగా నిలిచాడని పురాణ ప్రాశస్త్యాన్ని గుర్తుచేశారు. సమాజంలో ప్రతి ఒక్కరూ మహిళలను సోదరీభావంతో గౌరవించాలని, "నీవు నాకు రక్ష.. నేను నీకు రక్ష.. మనందరం దేశానికి రక్ష"అనే భావనతో మెలగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్,ఏబీవీపీ నాయకులు సురేష్,నరేష్ సతీష్ ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.




# వల్లాల మోడల్ స్కూల్‌లో ఎన్ఎంఎంఎస్ పుస్తకాల పంపిణీ

**శాలిగౌరారం, ఆగస్టు 27: ప్రజా జ్యోతి**

వల్లాల మోడల్ స్కూల్‌లో పాల్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. గత ఏడాది ఎన్ఎంఎంఎస్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శేఖర్‌రెడ్డి, విశిష్ట అతిథిగా శాలిగౌరారం విద్యాధికారి సైదులు హాజరై విద్యార్థులకు పుస్తకాలు, బహుమతులు అందజేశారు. పాల్‌రెడ్డి ఫౌండేషన్ అధ్యక్షుడు పాల్‌రెడ్డి రామ్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఎన్ఎంఎంఎస్ పరీక్షకు పుస్తకాలను సద్వినియోగం చేసుకుని ప్రణాళికాబద్ధంగా సిద్ధం కావాలని తెలిపారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి ఫౌండేషన్ అందిస్తున్న సేవలను పాఠశాల యాజమాన్యం అభినందించింది. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కే. కృష్ణమోహన్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు

## - మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

**నల్గొండ ఆగస్టు 27,(ప్రజా జ్యోతి):**

సోదర సోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనురాగాలకు ప్రతీక రాఖీ పౌర్ణమి అని రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ మంత్రి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కష్టాల్లో అండగా నిలబడతాననే భరోసా, సుఖాల్లో కలిసి ఆనందించాలనే ఆప్యాయత, ఎన్ని పరిస్థితులు ఎదురైనా ఒకరికొకరు తోడుగా ఉండాలనే నమ్మకమే రాఖీ పండుగ స్ఫూర్తి అని మంత్రి అన్నారు. రాఖీ పౌర్ణమి ప్రతి ఇంట్లో ఆనందాన్ని, ప్రతి కుటుంబంలో ఆప్యాయతను నింపాలని... సోదర సోదరీమణుల మధ్య ప్రేమానుబంధాలు జీవితాంతం ఇలాగే కొనసాగాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆకాంక్షించారు.



# అర్హులైన ఓటర్లకు అన్యాయం వద్దు

## - సర్ ప్రక్రియలో ఓటర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## - మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి

**హాలియా,ఆగస్టు28(ప్రజా జ్యోతి)**

సర్ ప్రక్రియలో ఓటర్లు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి అన్నారు. గురువారం హాలియా మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న సర్ ప్రక్రియ ఫేస్ -2 వార్డు సభలలో పాల్గొని పరిశీలించి సమస్యలపై చర్చించారు.అర్హులైన ఏ ఒక్క ఓటరుకు అన్యాయం జరగకుండా ఎన్నికల నిబంధనల ప్రకారం ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. 18 ఏళ్ళ నిండిన యువతి యువకులు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. నోటీసులను ఓటర్లు కేంద్రాలకు వచ్చి తీసుకునేలా కాకుండా అధికారులు ఇంటింటికి వెళ్లి అందించాలని ఓటర్ల సమస్యలను వారి





వద్దకు వెళ్లి పరిష్కరించాలని కోరారు.సర్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే.రవీందర్ రెడ్డి,2వ వార్డ్ కౌన్సిలర్ నకిరే కంటి అన్నపూర్ణ సైదులు,3వ వార్డు కౌన్సిలర్ కుందూరు వెంకట్ రెడ్డి,4వ వార్డు కడమంచి ప్రమీల శ్రీను 5వ వార్డ్ కౌన్సిలర్ చిట్టి ప్రోలు శ్రీదేవి కరుణాసాగర్,6వ వార్డు కౌన్సిలర్ బొంగరాల ఏసు రాజు 8వ వార్డు కౌన్సిలర్ గౌహర్ జబీన్ మజహర్ 9వ వ వార్డు కౌన్సిలర్ చేరుపల్లి ముత్యాలు 10వ వార్డు కౌన్సిలర్ పిల్లి చంద్రకళ ఆంజనేయులు11 ఎడవల్లి మేరీ రంజిత్,దేపావత్ ప్రసాద్ నాయక్,కో ఆప్షన్ సభ్యులు వర్కాల శేఖర్ రెడ్డి మహమ్మద్ రషీద్, కొమ్మనబోయిన జయమ్మ, చెన్ను రాజేశ్వరి బి ఎల్ ఏ లు, ఆర్పీలు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో ముందుండాలి

**హాలియా,ఆగస్టు27(ప్రజా జ్యోతి)**

హాలియా మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డు ఐ.వి.డి కేంద్రంలో ఏకల్ గ్రామోత్తాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి స్థానిక 2వ వార్డు కౌన్సిలర్ నకిరేకంటి అన్నపూర్ణ సైదులు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రాఖీ పండుగ తోబుట్టువుల అనురాగానికి, ఆత్మీయతకు ప్రతీక అని కొనియాడారు.సాంప్రదాయాలతో పాటు నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉంటూ తమ ప్రతిభను చాటుకోవాలని పిలుపునిచ్చారు.మహిళా సాధికారత సాధించినప్పుడే సమాజం శీఘ్రంగా అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు.కార్యక్రమంలో సైదులు,నోముల నరేష్,ఏకల్ గ్రామోత్తాన్ ఫౌండేషన్ శిక్షకులు ఎన్. సుజాత,వి.గీత విద్యార్థిని విద్యార్థులు,పాల్గొన్నారు.



# ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర మూడో మహాసభలను జయప్రదం చేయండి

## - సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు పిలుపు




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 27(ప్రజాజ్యోతి):**

యాదాద్రి భువనగిరి జిల్లాలో జరగనున్న అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్) తెలంగాణ రాష్ట్ర మూడో మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.గురువారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఏ ఐ వై ఎఫ్ పట్టణ కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని పేర్కొన్న ఆయన,యువత ఎదుర్కొంటున్న నిరుద్యోగం,ఉపాధి అవకాశాల కొరత,విద్యా సమస్యలు,ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ,సామాజిక న్యాయం,యువత హక్కులు తదితర అంశాలపై రాష్ట్ర మహాసభల్లో సమగ్రంగా చర్చించి భవిష్యత్ ఉద్యమ కార్యాచరణను రూపొందించనున్నట్లు తెలిపారు.ప్రభుత్వ రంగాన్ని బలోపేతం చేయడంతో పాటు ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.యువతకు నాణ్యమైన విద్య,ఉపాధి,స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.యువతను మత్తు పదార్థాలు,నిరాశ,నిరుద్యోగం వైపు నెట్టకుండా మెరుగైన భవిష్యత్తును అందించే విధానాల కోసం ఉద్యమాలను మరింత ఉధృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఏ ఐ వై ఎఫ్ పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు బూర సైదులు,ఎడెల్లి శ్రీకాంత్ మాట్లాడుతూ యువత సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర మూడో మహాసభలు భవిష్యత్ యువజన ఉద్యమానికి నూతన దిశానిర్దేశం చేసే వేదికగా నిలుస్తాయని అన్నారు.జిల్లాలోని యువత,విద్యార్థులు,నిరుద్యోగులు,ప్రజాస్వామికవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని కోరారు.యువత ఐక్యమై హక్కుల కోసం పోరాడాలని, యువజన ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని వారు పిలుపునిచ్చారు.కుక్కడప్పు శౌరి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తేలు గాని కామేష్,రెడీమల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సంతోషిమాత జన్మదిన వేడుకలకు సర్వం సిద్ధం

## రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు,హోమాలు




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 27(ప్రజాజ్యోతి):**

శ్రీ విఘ్నేశ్వరుని మానస పుత్రికగా భక్తులు కొలిచే శ్రీ సంతోషిమాత జన్మదిన వేడుకలకు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత ఆలయంలో సర్వం సిద్ధమైంది.మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న ఉత్సవాల్లో భాగంగా గురువారం వివిధ పూజా కార్యక్రమాలు, హోమాలు నిర్వహించారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలో శ్రీ సంతోషిమాత ఆలయాన్ని 1995 జూలైలో ప్రతిష్ఠించారు.అప్పటి నుంచి నేటి వరకు సూర్యాపేట జిల్లాతో పాటు పరిసర జిల్లాలు,ఆంధ్రప్రదేశ్ నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకుంటున్నారు.ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు గురువారం ఉదయం 9.30 గంటలకు పీఠపూజ, 10 గంటలకు మహాగణపతి, లక్ష్మీగణపతి, నవగ్రహ సహిత లలితా సహస్రనామ హోమం నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు పీఠపూజ, 6.30 గంటలకు మహాగణపతి, లక్ష్మీగణపతి, నవగ్రహ సహిత రుద్ర హోమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

### నేడు అమ్మవారి జన్మదినం

రాఖీ పౌర్ణమి సందర్భంగా శుక్రవారం అమ్మవారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. తెల్లవారుజామున 6 గంటల నుంచి ఉదయం 8 గంటల వరకు అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహిస్తారు. ఉదయం 10 గంటలకు భక్తుల సమక్షంలో అమ్మవారికి రాఖీ కట్టి రాఖీ ఉత్సవాన్ని నిర్వహించనున్నారు. అనంతరం భక్తులు ఒకరినొకరు రాఖీలు కట్టుకుని సోదరభావాన్ని చాటుకోనున్నారు.అమ్మవారి జన్మదినాన్ని పురస్కరించుకుని ఉద్యాపన వ్రతం, సామూహిక వడిబియ్యం కార్యక్రమం, మహా పూర్ణాహుతి నిర్వహించనున్నారు. రాత్రి అమ్మవారికి నామకరణ మహోత్సవం, పవళింపు సేవతో జన్మదిన వేడుకలను ముగించనున్నారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలి అమ్మవారి జన్మదిన వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకుని తరించాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. ఆలయ అర్చకులు ఇరువంటి శివరామకృష్ణ శర్మ, బట్టారం వంశీకృష్ణ శర్మ, అశోక్ మిశ్రా ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు.పూజా కార్యక్రమాల వివరాల కోసం ఆలయ మేనేజర్ బచ్చు పురుషోత్తంను 8341816141 నంబర్‌లో సంప్రదించవచ్చని కమిటీ సభ్యులు తెలిపారు.



# విద్యార్థులు మరింత మెరుగైన ఫలితాలు సాధించాలి

## - మండల విద్యా అధికారి పి. వెంకటేశ్వర్లు



**మునగాల ఆగస్టు27 (ప్రజాజ్యోతి):**

తెలంగాణ మోడల్ స్కూల్ మునగాలలో విద్యార్థులకు పాఠశాల యూనిఫాంలు, వర్క్‌బుక్స్ పంపిణీ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి (ఎంఈఓ) పి. వెంకటేశ్వర్లు హాజరై విద్యార్థులకు యూనిఫాంలు, వర్క్‌బుక్స్ అందజేశారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజూ క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై, తరగతుల వారీగా నిర్దేశించిన కనీస అభ్యసన సామర్థ్యాలను సాధించాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, విద్యా సదుపాయాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.పాఠశాల ప్రిన్సిపాల్ కె. వీరబాబు మాట్లాడుతూ విద్యార్థులు వర్క్‌బుక్స్‌ను ప్రతిరోజూ సాధన చేస్తూ విద్యలో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు.అనంతరం ఏపీఓ కరుణాకర్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలుగుతూ, తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా కష్టపడి చదవాలని పిలుపునిచ్చారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఉజ్వల భవిష్యత్తు కోసం కృషి చేయాలని సూచించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు జే. రామకృష్ణ, బి. సైదయ్య గౌడ్, బి.ఎస్. గౌడ్, పి. వెంకటేశ్వర్లు, ఎస్.కె. జానీ, ఎస్.కె. జాకీర్, జి.ఎస్.వి.ఎస్. రావు, ఎన్. రామలింగాచారి, పి. సుస్మిత, ఎస్.కె. జాన్ పాషా, చ. వాణిశ్రీ, కె. సైదులు, కె. గాయత్రి, ఎస్.కె. రమ్జాన్ బేగం, చ. రమేష్, ఎం. వెంకటేశ్వర్లు, చ. రమేష్ తదితర ఉపాధ్యాయ బృందం, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# గీతాంజలి హైస్కూల్లో ముందస్తు రాఖీ పౌర్ణమి వేడుకలు

**శాలిగౌరారం, ఆగస్టు 27 (ప్రజా జ్యోతి):-**

మండల కేంద్రంలోని గీతాంజలి విద్యాలయంలో ముందస్తు రాఖీ పౌర్ణమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఒకరికొకరు రాఖీలు కట్టుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కరస్పాండెంట్ దొందూరి పరమేశ్వర్ మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి విశిష్టతను,సోదరభావం ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు.భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రభంజన్,ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ డాక్టర్... అసలు లేదు కేర్..

**నూతనకల్.. ఆగస్టు 27 (ప్రజాజ్యోతి):**





మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది సమయపాలన పాటించడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. గురువారం ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చిన పలువురు రోగులు వైద్యుల కోసం గంటల కొద్ది వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. నిర్దేశిత సమయానికి వైద్యులు, సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో దూర ప్రాంతాల నుంచి వచ్చిన రోగులు ఆసుపత్రి వద్ద నిరీక్షిస్తూ ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అత్యవసరంగా వైద్యం అవసరమైన వారు సైతం వైద్యుల రాక కోసం వేచిచూడాల్సి రావడంతో వారి పరిస్థితి ఆందోళనకరంగా మారింది. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సమయానికి వైద్య సేవలు అందించాల్సి ఉన్నప్పటికీ, నూతనకల్ పీహెచ్‌సీలో విధుల నిర్వహణపై పర్యవేక్షణ కొరవడిందనే విమర్శలు వస్తున్నాయి. వైద్యులు, సిబ్బంది హాజరు మరియు విధుల నిర్వహణపై సంబంధిత ఉన్నతాధికారులు దృష్టి సారించాలని రోగులు, స్థానికులు కోరుతున్నారు. రోగులకు సకాలంలో వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని, విధులకు ఆలస్యంగా హాజరయ్యే సిబ్బందిపై ఉన్నతాధికారులు పర్యవేక్షణ పెంచాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



# క్వింటాల్ పై రూ.500 బోనస్

- సెప్టెంబర్ 10లోగా వివరాలు నమోదు చేసుకోవాలి

హాలియా,ఆగస్టు27(ప్రజా జ్యోతి)

వానాకాలం 2026 సీజన్‌లో సన్న రకం వరి సాగు చేసే రైతులకు ప్రభుత్వం తీపి కబురు అందించింది.ప్రభుత్వం గుర్తించిన 7 రకాల సన్న వరి రకాలను సాగు చేస్తున్న రైతులకు క్వింటాల్‌కు రూ.500 చొప్పున బోనస్ అందజేయనున్నట్లు అనుముల మండల వ్యవసాయ శాఖ అధికారి ఎం.వెంకన్న తెలిపారు.బిపిటి 5204 (సాంబ మసూరి), ఆర్ఎన్ఆర్ 15048 (తెలంగాణ సోనా),హెచ్ఎంటి సోనా, జైశ్రీరామ్,కేఎన్ఎం 1638, వరంగల్ 44,కేఎన్ఎమ్ 7715 రకాల విత్తనాలను సాగు చేస్తున్న రైతులు ఈ బోనస్ పొందడానికి అర్హులు.డీలర్ల వద్ద విత్తనాలు కొనుగోలు చేసిన రైతులు తమ కొనుగోలు వివరాలను సంబంధిత డీలర్ ద్వారా సీడ్ పోర్టల్‌లో నమోదు చేయించుకోవాలని అధికారులు సూచించారు.కొనుగోలు బిల్లులు,విత్తన ప్యాకెట్లను రైతులు సురక్షితంగా భద్రపరచుకోవాలి.నమోదు పూర్తికాగానే వ్యవసాయ శాఖ సిబ్బంది క్షేత్రస్థాయి పరిశీలన జరిపి ధృవీకరిస్తారు.స్వతహాగా విత్తనాలు సమకూర్చుకుని సాగు చేసుకున్న రైతులు కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చు.వారు తమ వివరాలను వెంటనే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారుల (ఏఈఓ)వద్ద నమోదు చేసుకోవాలని తెలిపారు.

# 'బోనమెత్తిన' కట్టంగూరు.. అంగరంగ వైభవంగా బోనాల వేడుకలు





కట్టంగూరు: ఆగస్టు 27 ప్రజా జ్యోతి

మండల కేంద్రంలో గురువారం బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి బోనాలను సిద్ధం చేసుకుని, నెత్తిన బోనాలతో కోట మైసమ్మ ఆలయానికి చేరుకున్నారు. అక్కడ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం బోనాలను కోట మైసమ్మ ఆలయం నుంచి ముత్యాలమ్మ ఆలయానికి లక్ష్మీనారాయణ స్వామి ఆలయం మీదుగా ఊరేగింపుగా తీసుకెళ్లారు. డప్పు చప్పుళ్లు, భక్తుల నినాదాలతో ప్రధాన వీధుల్లో పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పిస్తూ అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా గ్రామస్థులు కుటుంబ సమేతంగా ఆలయాలకు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవార్ల కృపతో గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని భక్తులు కోరుకున్నారు. బోనాల ఊరేగింపును పురస్కరించుకుని ఆలయాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.వేడుకల్లో గ్రామస్థులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పలువురు ప్రజాప్రతినిధులు, గౌడ సంఘం నాయకులు, స్థానిక నాయకులు పాల్గొని అమ్మవార్లను దర్శించుకున్నారు. భక్తుల రాకతో కట్టంగూరు మండల కేంద్రం పండుగ శోభను సంతరించుకుంది.

# ముందస్తు రక్షాబంధన్

నూతనకల్, ఆగస్టు 27 (ప్రజాజ్యోతి):

మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో గురువారం ముందస్తు రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీలు విద్యార్థులకు రాఖీలను కట్టి మిఠాయిలు తినిపించి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ మాట్లాడుతూ... విద్యార్థులలో సోదర భావాన్ని పెంపొందించడంతో పాటు రాఖీ పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్, మొగుళ్ల వెంకటనారాయణ, బిక్కి రామన్న, మహమ్మద్ మతీన్, నల్లగొండ వెంకట్, మొగుళ్ల మధుసూదన్, సౌమ్య, ప్రియాంక, రాజేశ్వరి, సునీత, హేమలత, పావని, ప్రియాంక, స్వప్న , సంధ్య, శ్రీలత, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# బాడీ ఫ్రీజర్ అందజేత

నూతంకల్... ఆగస్టు 27 (ప్రజా జ్యోతి):

అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎస్ కే ఆర్ కన్స్ట్రక్షన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి సహకారంతో నూతనకల్ మండలానికి బాడీ ఫ్రీజర్ అందజేయడం అభినందనీయమని స్థానిక సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ అన్నారు.. ఈ మేరకు గురువారం బాడీ ఫ్రీజర్ గ్రామానికి అందజేసారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో అక్షర ఫౌండేషన్ వారు కొనసాగించాలని ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలిచిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నాగం సరితసుధీర్ రెడ్డి, వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..




# క్రీడా ప్రతిభకు వేదిక.. మండల స్థాయి పోటీలు

గరిడేపల్లి,ఆగస్టు 27 (ప్రజా జ్యోతి):

విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో గరిడేపల్లి మండల స్థాయి క్రీడా పోటీలు సెప్టెంబర్ 1 నుంచి 3వ తేదీ వరకు నిర్వహించ నున్నట్లు మండల విద్యాధికారి పానుగో తు ఛత్రు నాయక్ తెలిపారు.గురువారం ఫిజికల్ డైరెక్టర్లు,వ్యాయామ ఉపాధ్యా యులతో నిర్వహించిన సన్నాహక సమావేశంలో పోటీల వివరాలను వెల్లడించారు.అండర్-14,అండర్-17 విభాగాల్లో బాలబాలికలకు వాలీబాల్, ఖో-ఖో,కబడ్డీ,అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.అండర్- 14 కు 01-01-2013 తర్వాత, అండర్ -17కు 01-01-2010 తర్వాత జన్మించిన విద్యార్థులు అర్హులని తెలిపారు.కబడ్డీ అండర్-17లో 55 కిలోలు,అండర్-14 బాలురకు 51 కిలోలు,బాలికలకు 48 కిలోల బరువు నిబంధన ఉంటుందన్నా రు.వాలీబాల్ పోటీలు పానుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో,ఖో-ఖో, కబడ్డీ,అథ్లెటిక్స్ పోటీలు వెలిదండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించ నున్నట్లు ఛత్రు నాయక్ తెలిపారు.పోటీ ల్లో పాల్గొనే విద్యార్థులు తప్పనిసరిగా బోనఫైడ్ సర్టిఫికెట్ తీసుకు రావాలని సూచించారు.విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ కనబరిచి మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు ఈ సన్నాహక సమావేశంలో ఫిజికల్ డైరెక్టర్లు, వ్యాయామ ఉపాధ్యాయులు రాంప్రసాద్,హుస్సేన్,సైదిరెడ్డి,సైదులు, ధనమ్మ,ప్రదీప్,గురుస్వామి,ప్రమీల, బాబు,సీతారాములు రామకృష్ణ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి ఓటరు హక్కును పరిరక్షించాలి

- ఓటర్ల జాబితా పునఃపరిశీలనలో పారదర్శకత పాటించాలి- సర్పంచ్ దరావత్ వరలక్ష్మి.




నడిగూడెం,ఆగస్టు 27: ప్రజా జ్యోతి:

ప్రత్యేక ఓటర్ల జాబితా పునఃపరిశీలనలో భాగంగా తండాలో నిర్వహించిన గ్రామసభలో ఓటర్ల జాబితా సవరణలు, అర్హులైన ఓటర్ల హక్కుల పరిరక్షణపై చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దరావత్ వరలక్ష్మి మాట్లాడుతూ అర్హులైన ప్రతి పౌరుడి ఓటు హక్కు కాపాడేలా పునఃపరిశీలనను పారదర్శకంగా నిర్వహించాలని కోరారు. మరణిం చిన వారు, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా వెళ్లిన వారు, ఒకరి పేరుతో నమోదైన అదనపు ఓట్లను గుర్తించి తగిన ధ్రువీకరణ అనంతరం చర్యలు తీసుకోవాలని సూచించారు. కొత్తగా 18 ఏళ్లు నిండిన యువత ఓటరుగా నమోదు చేసుకోవడంతో పాటు, ప్రతి ఒక్కరూ తమ పేరు జాబితాలో ఉందో లేదో పరిశీలించుకోవాలని కోరారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాంబాబు, ఓటరు నమోదు అధికారి లావుడ్య శంకర్, వార్డు సభ్యులు దరావత్ అప్రు, మధార్ తదితరులు పాల్గొన్నారు.

# రాఖీ కట్టే వేళ.. భారతమ్మ రక్షణకు ప్రతిజ్ఞ చేద్దాం!

**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 27 (ప్రజాజ్యోతి):**

రక్షాబంధన్.. అన్నాచెల్లెళ్ల ఆత్మీయ అనుబంధానికి ప్రతీక. అక్కాచెల్లెళ్లకు అన్నదమ్ములు రక్షణగా ఉంటామని మాటిచ్చే పవిత్రమైన రోజు. అయితే దేశవ్యాప్తంగా మహిళలు, బాలికల భద్రతపై ఆందోళనలు వ్యక్తమవుతున్న వేళ.. ఈ రక్షాబంధన్ సందర్భంగా “భారతమ్మకు రక్షణ ఎవరు?” అనే ప్రశ్న ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేస్తోంది.ఆధునిక సమాజంలో సాంకేతికంగా ఎంత అభివృద్ధి సాధించినా, మహిళలకు సంపూర్ణ భద్రత కల్పించడంలో ఇంకా అనేక సవాళ్లు ఎదురవుతున్నాయి. ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఆడబిడ్డ క్షేమంగా తిరిగి వస్తుందా అనే ఆందోళన తల్లిదండ్రుల్లో కనిపిస్తోంది. మహిళలపై వేధింపులు, హింస, వివక్ష వంటి ఘటనలు సమాజాన్ని కలచివేస్తున్నాయి.

**రక్షాబంధన్ స్ఫూర్తితో మారాలి సమాజం**

రక్షాబంధన్ రోజున కేవలం సోదరీమణుల చేతికి రాఖీ కట్టించుకోవడం మాత్రమే కాకుండా.. ప్రతి మహిళను గౌరవిస్తామని, ఆడబిడ్డల భద్రతకు అండగా నిలుస్తామని ప్రతి ఒక్కరూ సంకల్పం తీసుకోవాల్సిన అవసరం ఉంది. మహిళలను గౌరవించే కుటుంబమే బలమైన సమాజానికి పునాది. బాలికలకు చిన్ననాటి నుంచే గౌరవం, సమానత్వం, బాధ్యత వంటి విలువలను నేర్పించాలి.

**భారతమాతకు నిజమైన రాఖీ అదే..**

దేశంలోని ప్రతి మహిళ, ప్రతి బాలిక భయంలేకుండా స్వేచ్ఛగా



జీవించే రోజే నిజమైన రక్షాబంధన్ స్ఫూర్తి సాకారమైన రోజు. మహిళల రక్షణ కేవలం ప్రభుత్వాలు, పోలీసుల బాధ్యత మాత్రమే కాకుండా.. సమాజంలోని ప్రతి పౌరుడి బాధ్యత. అన్యాయం జరిగినప్పుడు మౌనం వహించకుండా ప్రశ్నించే ధైర్యం, ఆపదలో ఉన్నవారికి అండగా నిలిచే మనసు ప్రతి ఒక్కరిలో పెరగాలి.“భారతమాత చేతికి రాఖీ కట్టడం అంటే.. దేశంలోని ప్రతి ఆడబిడ్డకు రక్షణగా నిలుస్తామని ప్రమాణం చేయడమే.”ఈ రక్షాబంధన్ సందర్భంగా దేశంలోని ప్రతి మహిళకు భద్రత, గౌరవం, సమానత్వం కల్పించేందుకు సమాజం మొత్తం ఒక్కటై ముందుకు సాగాల్సిన అవసరం ఉంది. ఆలోచించండీ మిత్రమా.

# 21 టన్నుల అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

## - శ్రీ లక్ష్మీ గణపతి ఆగ్రో ప్రోడక్ట్స్ రైస్ మిల్ పై పోలీసుల దాడి

## - డిసిఎం సీజ్ , నలుగురిపై కేసు నమోదు



**మిర్యాలగూడ, ఆగస్టు 27,( ప్రజాజ్యోతి ):**

ప్రభుత్వం పకడ్బందీగా ఎన్ని సంక్షేమ పథకాలు అమలు చేసినా... పోలీసులు నిరంతరం నిఘా పెట్టామంటున్నా.. అక్రమ దందాలకు అడ్డుకట్ట పడటం లేదు.. అధికారుల కళ్ళు కప్పి తుంగ చాటుగా అక్రమ వ్యవహారాన్ని కొనసాగిస్తున్నారు కొందరు కేటుగాళ్లు... గురువారం మిర్యాలగూడ మండలం అవంతిపురంలో ఓ రైస్ మిల్లు పై పోలీసులు జరిపిన దాడుల్లో భారీగా అక్రమ రేషన్ బియ్యం పట్టుబడ్డ సంఘటన జరిగింది. రూరల్ ఎస్సై ఎం. లక్ష్మయ్య తెలిపిన వివరాల మేరకు నల్లగొండకు చెందిన సోమ రామకృష్ణ పలు ప్రాంతాలలో ఏజెంట్లను ఏర్పాటు చేసుకొని రేషన్ కార్డ్ లబ్ధిదారుల నుండి తక్కువ ధరకు బియ్యాన్ని కొనుగోలు చేస్తూ వాటిని పలు వాహనాల్లో మిర్యాలగూడ మండలం అవంతిపురం లోని శ్రీలక్ష్మి తిరుపతి ఆగ్రో ప్రొడక్ట్స్ రైస్ మిల్ కు తరలిస్తుండగా అక్కడ చిమట వెంకన్న, చిమట లోకేష్ ల సహకారంతో వాటిని రీ సైకిల్ చేసి, రీ ప్యాకింగ్ చేస్తూ ఎక్కువ ధరకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని తెలిపారు. బియ్యాన్ని తరలించేందుకు డీసీఎం వాహనాన్ని వినియోగిస్తూ దందా కొనసాగిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు బుధవారం సాయంత్రం తన సిబ్బందితో మిల్లు పై దాడి



చేయగా తెల్ల బస్తాల్లో నిల్వచేసిన 420 బస్తాల రేషన్ బియ్యాన్ని, డీసీఎం వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కేసులో కీలక నిందితులతో పాటు డీసీఎం డ్రైవర్ సయ్యద్ నదీమ్ పై కూడా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. కీలక నిందితుడైన రామకృష్ణ పై ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్లలో 13 కేసులు నమోదైనట్లు ఎస్సై తెలిపారు. ఈ అక్రమ దందాలో ఇతర వ్యక్తుల పాత్రపై కూడా లోతుగా విచారణ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేయటం, నిల్వ చేయడం, చేయడం, రవాణా చేయటం చట్ట విరుద్ధమని ఎవరైనా అక్రమ దందాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# వృద్ధులకు పండ్లు పంపిణీ చేసిన ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు

**మునగాల ఆగస్టు27 (ప్రజాజ్యోతి):**

సీనియర్ జర్నలిస్ట్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కారింగుల అంజన్న గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకొని కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు గంధం రాము ఆధ్వర్యంలో అనాథ వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. మునగాల మండలం ముకుందాపురం లోని ఇందిరా అనాథ వృద్ధాశ్రమంలో 45 మంది వృద్ధులకు ఈ పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మీడియా సభ్యులు మాట్లాడుతూ అధ్యాపకులు గా జీవితాన్ని ప్రారంభించి జర్నలిస్టు వృత్తి లో ఎన్నో వడిదుకులు ఎదుర్కొని యువత హృదయాల్లో నిలిచిన కారంగుల అంజన్న గౌడ్ యువతకు ఆదర్శమన్నారు. 35 సంవత్సరాలుగా విలేకరి వృత్తి లో అనేక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించిన ఘనత ఆయనదన్నారు. ప్రస్తుతం విలేకరి వృత్తిని ఎంచుకునే యువత అంజన్ గౌడ్ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష, ఉపాధ్యక్షులు గాంధీ, సురేష్, కుడుముల సైదులు, గోపాల్, వాసు, సంపత్, శ్రీకాంత్, నజీర్, మహేష్, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు



# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ..

**నూతనకల్, ఆగస్టు 27 (ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని యడవెల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బయ్య గంగయ్య, గాజుల సత్తయ్య, పిట్టల చెన్నమ్మ, తాళ్ల సింగారం గ్రామ శాఖ అధ్యక్షులు తాడూరి సైదులు గౌడ్ మాతృమూర్తి నాగమ్మ, మాజీ ఎస్ఎంసి చైర్మన్ మడ్డి ఉప్పలయ్య తండ్రి మడ్డి లింగయ్య లు ఇటీవల మృతి చెందగా వారి చిత్రపటాలకు తుంగతుర్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ గురువారం పూలమాలలు వేసి ఘణ నివాళులర్పించారు. అనంతరం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధర్ రావు,మండల పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్ మాజీ పిఎసిఎస్ చైర్మన్ కనకటి వెంకన్న ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిలు గౌడ్, , మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గాజుల తిరుమలరావు, మాజీ జెడ్పిటిసి నర్సింగ్ నాయక్ సర్పంచులు జటంగి సరిత కృష్ణ, మహేశ్వరం మల్లికార్జున్, గాడుదుల లింగరాజు యాదవ్, సురకంటి లావణ్య మధుసూదన్ రెడ్డి మా దాసు వెంకన్న,నాయకులు చూడి లింగారెడ్డి,రేసు వెంకటేశ్వర్లు,నర్సింగ్ నాయక్, కప్పల రామ్మూర్తి,కనకటి మహేష్, మృతుల కుటుంబ సభ్యులు, తదితర నాయకులు పాల్గొన్నారు.



# చెట్లకు రాఖీలు.. ప్రకృతి పరిరక్షణకు ప్రతిజ్ఞ!

- వృక్షాలను సోదరులుగా భావించి

ముందస్తు రాఖీ వేడుకలు

**నడిగూడెం, ఆగస్టు 27, ప్రజా జ్యోతి:**

కొల్లు పాపయ్య చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముందస్తు రాఖీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు పాఠశాల ఆవరణలోని వృక్షాలకు రాఖీలు కట్టి ప్రకృతి పరిరక్షణకు చక్కని సందేశాన్ని అందించారు.రాఖీ పండుగ సోదరసోదరీల అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుందని, అదే స్ఫూర్తితో చెట్లను తమ సోదరులుగా భావించి రాఖీలు కట్టినట్లు విద్యార్థులు తెలిపారు. చెట్లు ఆక్సిజన్, నీడ, పండ్లు, ఔషధాలను అందించడంతో పాటు పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని ఉపాధ్యాయులు వివరించారు.చెట్లను నరకకుండా, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. "వృక్షాలను కాపాడుదాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం" అనే నినాదంతో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు యం.డి. మౌలానా, ఉపాధ్యాయులు మిరాజుద్దీన్, కత్తి వెంకటేశ్వర్లు, జుట్టుకొండ నవీన్, ఏపూరి పర్వతాలు, లలితతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.



# యూరియా యాప్ మొరాయింపు.. అన్నదాతల గగ్గోలు!

- ఐదు రోజులుగా పనిచేయని యాప్.. బుక్ చేసుకున్నా అందని ఎరువులు
- సాంకేతిక సమస్యను పరిష్కరించి యూరియా అందించాలి: - కాసాని కిషోర్.

**నడిగూడెం, ఆగస్టు 27, ప్రజా జ్యోతి:**

యూరియా యాప్ సాంకేతిక సమస్యలతో గత ఐదు రోజులుగా పనిచేయకపోవడంతో నడిగూడెం మండలంలోని వరి, పత్తి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంటలకు యూరియా అవసరమైన కీలక సమయంలో యాప్ ఓపెన్ కాకపోవడంతో ముందుగా బుక్ చేసుకున్న రైతులకు సైతం సకాలంలో ఎరువులు అందక ఆందోళన చెందుతున్నారు.యూరియా కోసం యాప్ విధానం అమలు చేయడంతో ఇప్పటికే మొబైల్ వినియోగంపై పూర్తిస్థాయి అవగాహన లేని రైతులు ఇబ్బందులు పడుతుండగా.. తాజాగా యాప్ పనిచేయకపోవడం వారి సమస్యలను మరింత పెంచింది. యాప్ ఎందుకు పనిచేయడం లేదని వ్యవసాయ అధికారులను సంప్రదిస్తే సాంకేతిక లోపమే కారణమని చెబుతున్నారే తప్ప.. సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు కనిపించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పంటల కీలక దశలో యూరియా కొరత భయంప్రస్తుతంవరి, పత్తి పంటలకు యూరియా అవసరం అధికంగా ఉండటంతో సకాలంలో ఎరువులు అందకపోతే పంటలపై ప్రభావం పడే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. యాప్ సమస్య కారణంగా యూరియా పంపిణీ ఆలస్యం అయితే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని పేర్కొంటున్నారు. ప్రభుత్వం, అధికారులు వెంటనే స్పందించి సాంకేతిక సమస్యను పరిష్కరించి రైతులకు అవసరమైన మేరకు యూరియాను అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు.పాత విధానంలోనే యూరియా పంపిణీ చేయాలిరైతులకు ఇబ్బందులు కలిగిస్తున్న యూరియా యాప్ విధానాన్ని తొలగించి, గతంలో మాదిరిగానే



ఎలాంటి సాంకేతిక ఇబ్బందులు లేకుండా యూరియా పంపిణీ చేయాలని డీవైఎఫ్ఐ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు, సీపీఎం నడిగూడెం మండల మాజీ కార్యదర్శి కాసాని కిషోర్ డిమాండ్ చేశారు. యూరియా కోసం రైతులు రోజుల తరబడి ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని ప్రభుత్వం, వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే చక్కదిద్ది అన్నదాతలకు సకాలంలో ఎరువులు అందించాలని ఆయన కోరారు.

# 21 టన్నుల అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

- శ్రీ లక్ష్మీ గణపతి ఆగ్రో ప్రోడక్ట్ రైస్ మిల్ పై పోలీసుల దాడి
- డిసిఎం సీజ్ , నలుగురిపై కేసు నమోదు



**మిర్యాలగూడ, ఆగస్టు 27,( ప్రజాజ్యోతి ):**

ప్రభుత్వం పకడ్బందీగా ఎన్ని సంక్షేమ పథకాలు అమలు చేసినా... పోలీసులు నిరంతరం నిఘా పెట్టామంటున్నా.. అక్రమ దందాలకు అడ్డుకట్ట పడటం లేదు.. అధికారుల కళ్ళు కప్పి తుంగ చాటుగా అక్రమ వ్యవహారాన్ని కొనసాగిస్తున్నారు కొందరు కేటుగాళ్లు... గురువారం మిర్యాలగూడ మండలం అవంతిపురంలో ఓ రైస్ మిల్లు పై పోలీసులు జరిపిన దాడుల్లో భారీగా అక్రమ రేషన్ బియ్యం పట్టుబడ్డ సంఘటన జరిగింది. రూరల్ ఎస్సై ఎం. లక్ష్మయ్య తెలిపిన వివరాల మేరకు నల్లగొండకు చెందిన సోమ రామకృష్ణ పలు ప్రాంతాలలో ఏజెంట్లను ఏర్పాటు చేసుకొని రేషన్ కార్డ్ లబ్ధిదారుల నుండి తక్కువ ధరకు బియ్యాన్ని కొనుగోలు చేస్తూ వాటిని పలు వాహనాల్లో మిర్యాలగూడ మండలం అవంతిపురం లోని శ్రీలక్ష్మి తిరుపతి ఆగ్రో ప్రొడక్ట్స్ రైస్ మిల్ కు తరలిస్తుండగా అక్కడ చిమట వెంకన్న, చిమట లోకేష్ ల సహకారంతో వాటిని రీ సైకిల్ చేసి, రీ ప్యాకింగ్ చేస్తూ ఎక్కువ ధరకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని తెలిపారు. బియ్యాన్ని తరలించేందుకు డీసీఎం వాహనాన్ని వినియోగిస్తూ దందా కొనసాగిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు బుధవారం సాయంత్రం తన సిబ్బందితో మిల్లు పై దాడి చేయగా తెల్ల బస్తాల్లో నిల్వచేసిన 420 బస్తాల రేషన్ బియ్యాన్ని, డీసీఎం వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కేసులో కీలక నిందితులతో పాటు డీసీఎం డ్రైవర్ సయ్యద్



నదీమ్ పై కూడా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. కీలక నిందితుడైన రామకృష్ణ పై ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్లలో 13 కేసులు నమోదైనట్లు ఎస్సై తెలిపారు. ఈ అక్రమ దందాలో ఇతర వ్యక్తుల పాత్రపై కూడా లోతుగా విచారణ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేయటం, నిల్వ చేయడం, చేయడం, రవాణా చేయటం చట్ట విరుద్ధమని ఎవరైనా అక్రమ దందాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# రోడ్లపై పశువులను వదిలితే చర్యలు..

- కమిషనర్ బి. వంశీకృష్ణ
- 7 రోజుల గడువు.. ఆ తర్వాత జరిమానాలు..
- పశువుల యజమానులకు కమిషనర్ హెచ్చరిక..

**నల్గొండ టౌన్ ఆగస్టు 27,(ప్రజా జ్యోతి):**

నల్లగొండ నగరపాలక సంస్థ పరిధిలో రోడ్లపై పశువులను విచ్చలవిడిగా వదిలే యజమానులపై చర్యలు తీసుకుంటామని కమిషనర్ బి. వంశీకృష్ణ హెచ్చరించారు. గురువారం ఆయన వీడియో సమావేశంలోమాట్లాడారు..పశువుల సంచారంతో ట్రాఫిక్‌కు అంతరాయం, ప్రమాదాల ముప్పు ఉందన్నారు. పశువులను రోడ్లపైకి వదలకుండా సురక్షిత ప్రదేశాల్లో ఉంచుకోవాలని సూచించారు. యజమానులకు 7 రోజుల గడువు ఇచ్చి నోటీసులు జారీ చేస్తామని, అనంతరం మున్సిపల్ చట్టం-2019 ప్రకారం జరిమానాలు విధిస్తామని తెలిపారు. రోడ్లపై సంచరించే పశువులను పట్టుకుని గోశాలలకు తరలిస్తామని కమిషనర్ స్పష్టం చేశారు.



# అర్హులైన ఏ ఒక్కరు ఓటు కోల్పోకుండా చూడాలి...!

## - ఆర్డివో రమణారెడ్డి

## - ఎస్ఐఆర్ పై వార్డులలో

## అధికారుల అవగాహన సదస్సు లు



**మిర్యాలగూడ, ఆగస్టు 27,( ప్రజాజ్యోతి):**

అరుపులైన ఏ ఒక్క ఓటరు ఓటు హక్కు కోల్పోకుండా అధికారులు సిబ్బంది చూడాలని మిర్యాలగూడ ఆర్డివో ఎస్.



రమణారెడ్డి కోరారు. స్పెషల్ ఇంటెన్సివ్ రెవిజన్ (సర్) కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు అయి విజయవంతం చేయాలన్నారు. గురువారం మిర్యాలగూడ పట్టణంలోని 39,47వ, వార్డుల్లో జరిగిన ఎస్ఐఆర్ కార్యక్రమం పరిశీలించిన అనంతరం ఆయన ప్రజలు, బిఎల్ఓలు, బిఎల్ఏతో ఆయన మాట్లాడుతూ ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియకు సంబంధించిన వివరాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు కోల్పోకుండా సక్రమంగా వినియోగించుకునేలా అప్రమత్తంగాఉండాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి సందేహాలున్నా సంబంధితఅధికారులను సంప్రదించి, ప్రక్రియ ను పూర్తిగా అర్థం చేసుకోవాలన్నారు. ప్రజాస్వామ్యానికి ఓటే పునాది అని,ప్రతి అర్హుడి ఓటు హక్కు పరిరక్షణే మన బాధ్యతన్నారు . ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించి, ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డిఏఓ జె.శ్రీనివాస్ శర్మ, సీనియర్ అసిస్టెంట్ సతీష్, బిఎల్ఓ విజయలక్ష్మి, నాయకులు రేపాల రమేష్ లున్నారు. అనంతరం వేములపల్లి మండలంగంద్రవానిగూడెం గ్రామ సభలో ఆయన తహసీల్దార్ హేమలతతో కలిసి పాల్గొన్నారు.పలు వార్డుల్లో కమిషనర్ శ్రీజ రెడ్డి అవగాహన :- పట్టణంలోని6,17,37 వ, వార్డులలో మున్సిపల్ కమిషనర్ నర్రా శ్రీజా రెడ్డి సర్ అవగాహన సదస్సులో పాల్గొని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, కౌన్సిలర్లు నూకల కవిత, పుట్టపాక శ్రీనివాస్, చల్లా సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# జైలు భద్రతపై ఏర్పాట్లు ను పరిశీలించిన...

## - జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్

### అప్రమత్తతతో విధులు నిర్వహించాలి..

### జైలు భద్రతపై అధికారులతో సమీక్ష సమావేశం..

**నల్గొండ ఆగస్టు 27,(ప్రజా జ్యోతి ):**




నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ గురువారం నల్లగొండ జిల్లా జైలును సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. జైలు సూపరింటెండెంట్‌తో కలిసి పరిసరాలు, సెక్యూరిటీ పాయింట్లు, ప్రవేశ,నిష్క్రమణ ప్రాంతాలను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు.జైలు భద్రతకు సంబంధించి తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై అధికారులతో సమీక్షించిన ఎస్పీ, సెక్యూరిటీ సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా విధులు నిర్వహించేలా చూడాలని సూచించారు. భద్రతా ఏర్పాట్లలో ఎలాంటి అలసత్వానికి తావులేకుండా నిరంతరం పర్యవేక్షించాలని, లోటుపాట్లు గుర్తిస్తే వెంటనే సరిదిద్దాలని ఆదేశించారు. అనుకోని పరిస్థితులు ఎదురైనప్పుడు వేగంగా స్పందించేలా ముందస్తు కార్యాచరణ సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. జైలు భద్రతను మరింత బలోపేతం చేసేందుకు పోలీసు, జైలు శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ అవసరమైన సమాచారాన్ని పరస్పరం పంచుకోవాలని ఎస్పీ సూచించారు.ఈ కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్, జైలు అధికారులు, సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## దేవరకొండ నియోజకవర్గ ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ, ఆగస్టు 27,( ప్రజా జ్యోతి) :**

దేవరకొండ నియోజకవర్గ సోదరసోదరీమణులందరికీ దేవరకొండ మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి రమావత్ రవీంద్ర కుమార్ రక్షాబంధన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రేమానురాగాలకు, ఆత్మీయతకు రాఖీ పౌర్ణమి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. దేశవ్యాప్తంగా జరుపుకునే రక్షాబంధన్ పండుగ భారతీయ జీవన విలువలకు, సోదరభావానికి మరియు కుటుంబ అనుబంధాల ఔన్నత్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఆడబిడ్డలు తమ అన్నదమ్ములకు జీవితాంతం అండగా ఉండాలని, వారి క్షేమాన్ని కోరుకుంటూ ప్రేమతో రక్షా బంధనాన్ని కట్టడం ఎంతో గొప్ప సంప్రదాయమని రమావత్ రవీంద్ర కుమార్ కొనియాడారు. ఈ పర్వదినం ప్రజల్లో సోదరభావం, ప్రేమానురాగాలను మరింతగా పెంపొందించాలని ఆయన ఆకాంక్షించారు. ప్రేమానుబంధాల ప్రతీక అయిన ఈ రాఖీ పండుగను దేవరకొండ నియోజకవర్గ ప్రజలందరూ ఆనందోత్సాహాలతో, సుఖసంతోషాలతో జరుపుకోవాలని రమావత్ రవీంద్ర కుమార్ కోరారు.



# నేషనల్ హైవేపై బెల్ట్ షాపులకు చెక్

- ట్రాఫిక్‌కు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు
- ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్

**గరిడేపల్లి,ఆగస్టు 27(ప్రజా జ్యోతి):**

నేషనల్ హైవే వెంట అక్రమంగా మద్యం విక్రయించే బెల్ట్ షాపులపై ప్రత్యేక నిఘా పెట్టి కఠిన చర్యలు తీసుకుంటామని గరిడేపల్లి ఎస్ఐ బి.శ్రీకాంత్ గౌడ్ హెచ్చరించారు.హైవే వెంట ఉన్న బెల్ట్ షాపులు,హోటళ్లు,కిరాణా దుకాణాల యజమానులను పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించారు. ప్రతి దుకాణంలో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.హైవేపై వాహనాలను ఇష్టారాజ్యంగా నిలిపి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించవద్దని,రోడ్డుపై వాహనాలు నిలిపితే ప్రమాదాలకు అవకాశం ఉంటుందని హెచ్చరించారు. అక్రమ మద్యం విక్రయాలు,అనుమానా స్పద కార్యకలాపాలకు తావివ్వకుండా పోలీసులకు సహకరించాలని కోరారు. హైవేపై ప్రజల భద్రత,ట్రాఫిక్ క్రమబద్ధీకర ణే లక్ష్యంగా నిఘా కొనసాగుతుందని ఎస్ఐ స్పష్టం చేశారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ, ఆగస్టు 27,(ప్రజా జ్యోతి) :**

బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కడారి అంజయ్య యాదవ్ కుమారుడు సాయిరామ్ యాదవ్ మౌనికల వివాహ వేడుక హైదరాబాద్‌లోని శ్రీ మంత్ర కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. ఈ శుభకార్యానికి దేవరకొండ మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి రమావత్ రవీంద్ర కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కళ్యాణ వేదికపై నూతన వధూవరులను రమావత్ రవీంద్ర కుమార్ దుశ్శాలువాతో సత్కరించి, పూలమాలలు వేసి ఆశీర్వదించారు. కొత్త దంపతులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో కలకాలం వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం కడారి అంజయ్య యాదవ్ కుటుంబ సభ్యులకు వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ వివాహ మహోత్సవంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, తోటకూరి పరమేష్, సర్పంచులు రైనబోయిన శ్రీను, కావటి వెంకటేష్, పంది హరికృష్ణ, షేక్ ఇస్మాయిల్, శ్రీమర్ల శ్రీనులతో పాటు పలువురు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని వధూవరులను దీవించారు.



# నేరాల అదుపు,ప్రమాదాల నివారణకు ప్రణాళికాబద్ధంగా కృషి

- ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు
- మహిళల భద్రతకు ప్రాధాన్యం
- రోడ్లపై వాహనాలు బ్రేక్‌డౌన్ అయితే 112కు సమాచారం ఇవ్వాలి
- సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ





**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 27(ప్రజాజ్యోతి):**

నేరాల నియంత్రణతో పాటు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ పోలీసు అధికారులను ఆదేశించారు.ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుని స్మార్ట్ పోలీసింగ్ నిర్వహించాలని సూచించారు.పోలీసు స్టేషన్లు,కార్యాలయాల వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం కోదాడ డివిజన్ డీఎస్పీ కార్యాలయంతో పాటు కోదాడ పట్టణ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ నరసింహ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది కవాతును పరిశీలించారు.కార్యాలయాల ప్రాంగణంలో మొక్కలు నాటారు ప్రజల భద్రత కోసం పోలీసులు అనుక్షణం అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు.

## ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి

ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో డ్రంక్ అండ్ డ్రైవ్ రిజిస్టర్,ఎన్‌ఫోర్స్‌మెంట్ రిజిస్టర్లను ఎస్పీ పరిశీలించారు.పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని,ఆపరేషన్ రోప్‌ను సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు.మద్యం మత్తులో వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు.యువత నిర్లక్ష్యపు డ్రైవింగ్,మైనర్ల డ్రైవింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని,ట్రాఫిక్ ఉల్లంఘనలపై స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించాలని ఆదేశించారు.వాహనాల అక్రమ పార్కింగ్‌ను అరికట్టేందుకు నిరంతరం ఎన్‌ఫోర్స్‌మెంట్ చేపట్టాలని సూచించారు.రహదారులపై వాహనాలు బ్రేక్‌డౌన్ అయినప్పుడు వాహనదారులు వెంటనే డయల్ 112కు సమాచారం అందించి ప్రమాదాల నివారణకు సహకరించాలని ఎస్పీ సూచించారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు సమన్వయంతో చర్యలు

రహదారుల వెంట ఉన్న గ్రామాల ప్రజలు,హోటళ్లు,టీ దుకాణాలు,ఇతర వ్యాపార సంస్థల నిర్వాహకులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని ఎస్పీ సూచించారు.వ్యాపార సంస్థల వద్ద అవసరమైన జాగ్రత్తలు పాటించేలా చర్యలు తీసుకోవాలని,కీలక ప్రాంతాల్లో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు కోసం ప్రోత్సహించాలని తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని పనిచేయాలని,హైవే పెట్రోలింగ్‌ను నిరంతరం కొనసాగించాలని ఆదేశించారు.మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు సామాజిక అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు.

## కేసుల పురోగతిపై సమీక్ష

డీఎస్పీ కార్యాలయంలో నిర్వహిస్తున్న వివిధ రకాల రిజిస్టర్లను ఎస్పీ పరిశీలించారు.వరకట్న వేధింపులు,మహిళలపై నేరాలు, ఆత్మహత్యలకు సంబంధించిన కేసులు,తీవ్రమైన మోసాలు,ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు,మైనర్లపై వేధింపులకు సంబంధించిన కేసుల దర్యాప్తు,పురోగతిని సమీక్షించారు.డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సిబ్బంది పనితీరును మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలని డీఎస్పీకి సూచించారు.

## సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన

సైబర్ మోసాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని ఎస్పీ తెలిపారు. మునగాల, నడిగూడెం, చిలుకూరు మండలాల పరిధిలో గ్రామాల్లో యువతకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు.అత్యాశకు లోనై ఆన్‌లైన్ పెట్టుబడుల పేరుతో సైబర్ మోసగాళ్ల బారిన పడుతున్న ఘటనలను దృష్టిలో ఉంచుకుని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.సైబర్ నేరాల నియంత్రణకు చేపట్టిన ప్రత్యేక చర్యలతో ఆయా ప్రాంతాల్లో సైబర్ నేరాలను అదుపు చేయగలిగామని ఎస్పీ తెలిపారు.ఈ తనిఖీల్లో కోదాడ డివిజన్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్లు శివశంకర్, చరమందరాజు, రామకృష్ణారెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి, ఎస్ఐలు నవీన్, మోహన్, స్టోర్ ఆర్ఎస్ఐ అఖిల్, డీసీఆర్బీ సిబ్బంది అంజన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, సీసీ సందీప్, టెక్నికల్ కానిస్టేబుల్ అబెద్ తదితరులు పాల్గొన్నారు.

# కోతుల బెడద నుండి విముక్తి కోసం సర్పంచ్ విన్నూతన పద్ధతి



**నాగారం ఆగస్టు 27 ప్రజా జ్యోతి.**

నాగారం మండల పరిధిలోని ఈటూర్ గ్రామం లో గ్రామస్తులకు కోతుల బెడద నుండి విముక్తి కలిగించేందుకు సర్పంచ్ వంగూరి దామోదర్ విన్నూతన పద్ధతిని అవలంబించారు. గురువారం తను స్వయంగా గ్రామ పంచాయతీ సిబ్బంది తో కలిసి చింపాంజీ మాస్క్ లు ధరించి గ్రామం లో వీధుల వెంట తిరిగి కోతులను తరిమి కొట్టారు. చింపాంజీ మాస్క్ లను చూసి కోతులు భయంతో ఊరి అవతలికి వెళ్ళాయి. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి బీమా కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమిరెడ్డి యాదగిరి పరుష రాములు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అడ్డదిడ్డంగా వాహనాలు పార్కింగ్ చేస్తే చర్యలు తప్పవు

## - ట్రాఫిక్ క్రమబద్ధీకరించేలా చర్యలు తీసుకోవాలి

## - ఇంచార్జ్ డిఎస్పీ రవి

## - ఆస్పత్రుల యజమానులు, వైద్యులతో సమావేశం






**మిర్యాలగూడ, ఆగస్టు 27,(ప్రజాజ్యోతి):**

డాక్టర్స్ కాలనీలో ట్రాఫిక్ క్రమబద్ధీకరించేందుకు ఆస్పత్రుల యజమానులు, వైద్యులు, మెడికల్ షాప్,ల్యాబ్ ల యజమానులు చర్యలు తీసుకోవాలని మిర్యాలగూడ ఇన్చార్జ్ డిఎస్పి రవి కోరారు. గురువారం సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలో రోజురోజుకి ట్రాఫిక్ సమస్యలు పెరిగిపోతున్నాయని, ముఖ్యంగా అత్యవసర సేవలో ఉన్న డాక్టర్స్ కాలనీలో వాహనాలను అడ్డగోలుగా పార్కింగ్ చేయటం వలన రోగులను తీసుకువచ్చే అంబులెన్స్ రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, పాదాచారులు నడవాలన్న తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని ఇప్పటికే అనేక ఫిర్యాదులు అందాయని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్లలో ల్యాబ్లు ఆస్పత్రులు ఏర్పాటు చేయటం వలన బైకులు ఇతర వాహనాలు రోడ్డుపైనే అడ్డదిడ్డంగా పార్కింగ్ చేయటం ట్రాఫిక్ సమస్యను మరింత తీవ్రతరం చేస్తుందన్నారు. ఈ పరిస్థితులను చక్కబెట్టేందుకు ఆయా ఆసుపత్రుల,షాపుల యజమానులు ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించేలా చర్యలు చేపట్టాలని, లేనిపక్షంలో చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట వన్ టౌన్ సిఐ ఎం.నాగభూషణరావు, మెడికల్ అసోసియేషన్ సభ్యులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాఖీ పండుగ - చెల్లెలే మహాలక్ష్మి - అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక

## ఆడపిల్ల ఉంటేనే రాఖీకి అందం - ఆడపిల్లల విద్య, రక్షణపై ప్రత్యేక కథనం



**రామన్నపేట ఆగస్టు 27 (ప్రజా జ్యోతి)**

అన్నా చెల్లెళ్ల అపురూప బంధానికి ప్రతీకగా జరుపుకునే రాఖీ పండుగ ఈ నెలలో ఈరోజు జరుపుకుంటున్నాం. కేవలం దారం కట్టడం మాత్రమే కాదు.ఒక తరం సంస్కృతిని,ఒక కుటుంబ విలువలను కాపాడే గొప్ప పండుగ రాఖీ..రాఖీ చరిత్ర – భారత సంస్కృతిలో విశిష్టత:పురాణాల ప్రకారం.ద్రౌపది శ్రీకృష్ణుడికి రాఖీ కట్టగా,ఆ రాఖీకి కట్టుబడి కురుక్షేత్రంలో ద్రౌపదిని కాపాడాడు కృష్ణుడు. చరిత్రలో రాణి కర్ణావతి హుమాయూన్ చక్రవర్తికి రాఖీ పంపి సహాయం కోరిన ఘటన కూడా రాఖీ గొప్పతనాన్ని చాటుతుంది.రాఖీ అంటే రక్షణ.రాఖీ అంటే ప్రేమ.రాఖీ అంటే బాధ్యత.ఈ తరం రాఖీ – ఆడపిల్ల ప్రత్యేకత: గతంలో రాఖీ అంటే కేవలం రక్షణ కోరడం.కానీ ఈ తరంలో రాఖీకి కొత్త అర్థం వచ్చింది."అన్నా...నన్ను కాపాడు" అని చెల్లి అడగడం లేదు... "అన్నా...నా చదువుకి,నా కలలకి అండగా ఉండు" అని చెబుతోంది.ఆడపిల్ల ఈరోజు అన్ని రంగాల్లో ముందుంది.పైలట్‌గా, కలెక్టర్‌గా,డాక్టర్‌గా, జర్నలిస్ట్‌గా,రియల్ ఎస్టేట్ లీడర్‌గా...తన కుటుంబాన్ని,తన ఊరిని ప్రపంచానికి పరిచయం చేస్తోంది.అందుకే ఈ రాఖీ పండుగ సందర్భంగా "ఆడపిల్లను కాపాడుకుందాం - అమ్మను పూజిద్దాం"అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది. నిజమైన రాఖీ కానుక ఏమిటి?రాఖీ రోజున రూ.500, చీర పెట్టడం మాత్రమే కానుక కాదు.నిపుణులు చెబుతున్న నిజమైన కానుకలు ఇవే చెల్లెలికి ఆస్తిలో సమాన హక్కు కల్పించడం,చెల్లెలి ఉన్నత చదువుకు అండగా నిలవడం,బాల్య వివాహాలను అరికట్టి, ఆడపిల్లలకు 21ఏళ్ల వరకు చదువు చెప్పించడం,ఆడపిల్లలపై వేధింపులపై అన్నగా, సమాజంలో అండగా నిలబడటం

### రాఖీ ప్రతిజ్ఞ

"మా ఇంటి ఆడపిల్లను మహారాణిలా చూసుకుంటాం.మా చెల్లెలి రాఖీకి విలువ ఇచ్చి,ఆమె కలలకు అండగా ఉందాము చిరునవ్వుల కలకల లక్ష్మి.అమ్మను ఆడపిల్లను కాపాడుకుందాం.

# దోమల నివారణకు ఫాగింగ్

**చింతలపాలెం, ఆగస్టు 27 (ప్రజా జ్యోతి) :**

మండల కేంద్రంలో దోమల బెడద నివారణకు చింతలపాలెం సర్పంచ్ కందుల రామకోటిరెడ్డి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బంది దోమల నివారణ చర్యలు భాగంగా గురువారం ఫాగింగ్ నిర్వహించారు. గ్రామంలో కొంతకాలంగా దోమల వ్యాప్తి అధికమై ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో దోమల వృద్ధిని అరికట్టేందుకు పంచాయతీ సిబ్బంది చర్యలు చేపట్టారు. ప్రజలు దోమల నివారణకు తగిన చర్యలు చేపట్టాలని కోరడంతో స్పందించిన అధికారులు గ్రామంలోని పలు వీధుల్లో దోమల నివారణ మందును ఫాగింగ్ చేశారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణతో పాటు దోమల నివారణ చర్యలను కొనసాగిస్తామని సర్పంచ్ కందుల రామకోటిరెడ్డి తెలిపారు. అవసరమైన ప్రాంతాలను గుర్తించి దశలవారీగా ఫాగింగ్ నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. దోమల నివారణలో ప్రజలు కూడా పంచాయతీకి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోర్తాల వెంకటరెడ్డి, యరబోలు రాంరెడ్డి, మహత్యం, శ్రీను, షేక్ రియాజ్, షేక్ ఇస్మాయిల్, జానీ పాషా, అబ్దుల్ రెహమాన్, నాయకులు, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# వేములపల్లి గ్రామపంచాయతీలో ఘనంగా గ్రామసభ

**ఆగష్టు 27 వేములపల్లి ప్రజాజ్యోతి :**

తెలంగాణ ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ఈరోజు వేములపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామసభను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తహశీల్దార్ హేమలత మరియు సర్పంచ్ పుట్టల సందీప్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు.ఎలక్షన్ కమిషన్ సూచనల ప్రకారం గ్రామసభలో ఓటర్ల జాబితా, నమోదు మరియు ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన పలు కీలక అంశాలపై అధికారులు, నాయకులు ప్రజలకు అవగాహన కల్పించారు.

### హాజరైన ముఖ్య ప్రతినిధులు:

అధికారులు: తహశీల్దార్ హేమలత, ఆర్.ఐ స్పందన, బూత్ లెవెల్ ఆఫీసర్లు ప్రజాప్రతినిధులు: వేములపల్లి సర్పంచ్ పుట్టల సందీప్ కుమార్, వార్డు సభ్యులు మాతంగి సుధీర్, ఎస్.కే. హాజీ, నవీద్. ఇతరులు: బూత్ లెవెల్ ఏజెంట్లు , వివిధ రాజకీయ పార్టీల నాయకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కస్తూర్బా విద్యార్థినుల ఆత్మహత్యాయత్నంపై ఏబీవీపీ ఆందోళన

## - సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి: యలమల గోపీచంద్




**కొండమల్లేపల్లి, ఆగస్టు 27,(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో కస్తూర్బా విద్యాలయం హాస్టల్‌లో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న ఇద్దరు విద్యార్థినులు రసాయనం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటనను ఏబీవీపీ తీవ్రంగా ఖండించింది. ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కస్తూర్బా హాస్టల్ ఎదుట ఏబీవీపీ నాయకులు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కో-కన్వీనర్ యలమల గోపీచంద్ మాట్లాడుతూ, విద్యార్థినులు చేసిన ఆరోపణల ప్రకారం కెమిస్ట్రీ, ఫిజిక్స్ లెక్చరర్ల వేధింపులు, తరగతి గదిలో పరుష పదజాలంతో దూషించడం, చదువులో వెనుకబడుతున్నామనే ఒత్తిడి వంటి కారణాలతో విద్యార్థినులు ఈ దుస్థితికి పాల్పడినట్లు ఆరోపించారు.బాధిత విద్యార్థినులు ఆదిరాల వైష్ణవి, బాపిశాక భాను



కొండమల్లేపల్లి కస్తూర్బా విద్యాలయంలో ఇంటర్ ప్రథమ సంవత్సరం బైపీసీ చదువుతున్నారని తెలిపారు. ఘటన అనంతరం విద్యార్థినులను వెంటనే ఆస్పత్రికి తరలించకుండా, వారి చేత లేఖలు రాయించి ఘటనను కప్పిపుచ్చే ప్రయత్నం జరిగిందన్న ఆరోపణలపై కూడా పూర్తి స్థాయిలో విచారణ జరపాలని డిమాండ్ చేశారు.విద్యార్థినుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న లెక్చరర్లపై చర్యలు తీసుకుని, ఈ ఘటనకు బాధ్యులైన వారిని సస్పెండ్ చేయాలని గోపీచంద్ కోరారు. విద్యార్థులకు భయరహితమైన, ఆహ్లాదకరమైన విద్యా వాతావరణం కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.దేవరకొండ ఆర్డీవో విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో పాటు, ఈ ఘటనకు దారితీసిన పరిస్థితులపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నగర జాయింట్ సెక్రటరీ నూతనగంటి గణేష్, శివరామరాజు, కే. గోవింద్, డెల బాలరాజ్, మహమ్మద్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

---

## రాఖీ పండుగ - చెల్లెలే మహాలక్ష్మి
## - అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక

### ఆడపిల్ల ఉంటేనే రాఖీకి అందం
### - ఆడపిల్లల విద్య, రక్షణపై ప్రత్యేక కథనం

**రామన్నపేట ఆగస్టు 27 (ప్రజా జ్యోతి)**

అన్నా చెల్లెళ్ల అపురూప బంధానికి ప్రతీకగా జరుపుకునే రాఖీ పండుగ ఈ నెలలో ఈరోజు జరుపుకుంటున్నాం. కేవలం దారం కట్టడం మాత్రమే కాదు.ఒక తరం సంస్కృతిని,ఒక కుటుంబ విలువలను కాపాడే గొప్ప పండుగ రాఖీ..రాఖీ చరిత్ర - భారత సంస్కృతిలో విశిష్టత:పురాణాల ప్రకారం.ద్రౌపది శ్రీకృష్ణుడికి రాఖీ కట్టగా,ఆ రాఖీకి కట్టుబడి కురుక్షేత్రంలో ద్రౌపదిని కాపాడాడు కృష్ణుడు. చరిత్రలో రాణి కర్ణావతి హుమాయూన్ చక్రవర్తికి రాఖీ పంపి సహాయం కోరిన ఘటన కూడా రాఖీ గొప్పతనాన్ని చాటుతుంది.రాఖీ అంటే రక్షణ.రాఖీ అంటే ప్రేమ.రాఖీ అంటే బాధ్యత.ఈ తరం రాఖీ - ఆడపిల్ల ప్రత్యేకత: గతంలో రాఖీ అంటే కేవలం రక్షణ కోరడం.కానీ ఈ తరంలో రాఖీకి కొత్త అర్థం వచ్చింది."అన్నా...నన్ను కాపాడు" అని చెల్లి అడగడం లేదు... "అన్నా...నా చదువుకి,నా కలలకి అండగా ఉండు" అని చెబుతోంది.ఆడపిల్ల ఈరోజు అన్ని రంగాల్లో ముందుంది.పైలట్‌గా, కలెక్టర్‌గా,డాక్టర్‌గా, జర్నలిస్ట్‌గా,రియల్ ఎస్టేట్ లీడర్‌గా...తన కుటుంబాన్ని,తన ఊరిని ప్రపంచానికి పరిచయం చేస్తోంది.అందుకే ఈ రాఖీ పండుగ సందర్భంగా "ఆడపిల్లను కాపాడుకుందాం - అమ్మను పూజిద్దాం"అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది. నిజమైన రాఖీ కానుక ఏమిటి?రాఖీ రోజున రూ.500, చీర పెట్టడం మాత్రమే కానుక కాదు.నిపుణులు చెబుతున్న నిజమైన కానుకలు ఇవే చెల్లెలికి ఆస్తిలో సమాన హక్కు కల్పించడం,చెల్లెలి ఉన్నత చదువుకు అండగా నిలవడం,బాల్య వివాహాలను అరికట్టి, ఆడపిల్లలకు 21ఏళ్ల వరకు చదువు చెప్పించడం,ఆడపిల్లలపై వేధింపులపై అన్నగా, సమాజంలో అండగా నిలబడటం రాఖీ ప్రతిజ్ఞ "మా ఇంటి ఆడపిల్లను మహారాణిలా చూసుకుంటాం.మా చెల్లెలి రాఖీకి విలువ ఇచ్చి,ఆమె కలలకు అండగా ఉందాము చిరునవ్వుల కలకల లక్ష్మి.అమ్మను ఆడపిల్లను కాపాడుకుందాం.

---

## మార్కెట్ యార్డ్‌లో చోరీ కేసులో 11 మంది నిందితుల అరెస్ట్

**చండూరు ఆగస్టు 27 (ప్రజా జ్యోతి)**

నల్గొండ జిల్లా చండూరు స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో జరిగిన భారీ దొంగతనం కేసును చండూర్ పోలీసులు ఛేదించారు. మార్కెట్ యార్డ్‌లో నిల్వ ఉంచిన ధాన్యాన్ని,దొంగిలించిన ధాన్యపు సంచులను కొనుగోలు చేసిన వ్యక్తులతో సహా మొత్తం 11 మంది నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు.చండూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి. రాము ఈ కేసుకు సంబంధించిన వివరాలను గురువారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ..

నిందితుల నుంచి పోలీసులు మొత్తం 9.80 లక్షల రూపాయల విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నారు.ఇందులో చోరీ చేసిన ధాన్యాన్ని విక్రయించగా వచ్చిన రూ. 5,00,000 నగదుతో పాటు, దొంగతనానికి ఉపయోగించిన ఒక టాటా ఏస్ వాహనాన్ని (నెంబర్: టీఎస్ 07 యూకే 4505) సీజ్ చేశారు. ఈ కేసులో చండూర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెంబర్ 103/2026 కింద వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు.చండూర్ టౌన్‌కు చెందిన తేలు కుంట్ల శ్రీనివాసులు (54) అనే వ్యాపారి మార్కెట్ యార్డ్‌లో నిల్వ ఉంచిన తన ధాన్యపు సంచులు మాయమవడంపై పోలీసులకు ఫిర్యాదు చేశారు.గత కొన్ని రోజులుగా మార్కెట్ యార్డ్ గోదాముల్లో నిల్వ ఉంచిన దాదాపు 25,000 క్వింటాళ్ల ధాన్యంలో కొరత రావడాన్ని గమనించిన అధికారులు,వ్యాపారులు నిఘా పెట్టారు.ఆగస్టు 18న అర్ధరాత్రి వేళ కొందరు వ్యక్తులు టాటా ఏస్ వాహనంలో ధాన్యాన్ని తరలిస్తుండగా సిబ్బంది గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు.పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో దొంగతనానికి పాల్పడిన ప్రధాన నిందితులు,వారికి సహకరించిన వారు మరియు దొంగసొమ్మును కొనుగోలు చేసిన వ్యాపారులు ఉన్నారు:

నాగిళ్ల అంజనేయులు (40),బొమ్మోజు ప్రకాష్ (40),
మేతరి శ్రావణ్ (26),దోటి వెంకన్న (43),
వేముల పవన్ (27),దోటి శివ (27),
బీమనపల్లి గణేష్ (25),ధోటి నరేష్ (26),





గండూరి మల్లేష్ (27),బేతి వెంకన్న (32),
గోల్కొండ శేఖర్ (22)
(మరో నిందితుడు ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు సమాచారం).

నిందితులలో కొందరిపై గతంలోనే చండూర్ పిఎస్ పరిధిలో పోక్సో చట్టం కింద మరియు ఇతర దొంగతనం కేసులు నమోదై ఉన్నట్లు పోలీసులు తెలిపారు.ఈ కేసును డి.ఎస్.పి శివరాం రెడ్డి పర్యవేక్షణలో చండూరు సిఐ టి.రాములు ఆధ్వర్యంలో ఎస్ ఐ శివకుమార్ వారి సిబ్బంది ఇ.శివకుమార్, వి. రమేష్, ఏ.నరేందర్, బి,రాజు, కే. కృష్ణ కౌశిక్ లను ఎస్పీ శరత్ చంద్ర పవర్ (ఐఏఎస్) అభినందించారు.